Crime Mirror
QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
4-10-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:13
సంచిక: 334

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## చిత్రసీమలో చిచ్చు రేపిన కొండా సురేఖ వ్యాఖ్యలు

### పరిస్థితి విషమించకుండా రంగంలోకి దిగిన పిసిసి చీఫ్

### కొండా సురేఖతో క్షమాపణలె చెప్పించిన మహేశ్ కుమార్

### ఇంతటితో వివాదానికి తెరవేద్దామని ప్రకటన



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలుగు పరిశ్రమలో పెను దుమారం రేపిన మంత్రి కొండా సురేఖ కామెంట్స్ చిచ్చు ఇంకా చల్లారలేదు. దీనిపై అమె ఒకడుగు వెక్కి తగ్గి వ్యాఖ్యలు ఉపసంహరించుకున్నా సినిమా ఇండస్ట్రీ నుంచి ఎదురుదాడి కొనసాగుతూనే ఉంది. ఫిల్మ్ ఛాంబర్ కూడా ప్రత్యేకంగా సమావేశమై దీనిపై చర్చించాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. అయితే ఈ వివాదానికి ముగింపు పలకాలని కాంగ్రెస్ ప్రయత్నాలు ప్రారంభించింది. కొండాసురేఖ తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకున్నందున ఈ వివాదానికి ఫుల్‌స్టాప్ పెట్టాలని సినీ ప్రముఖులను తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఇరు వైపుల కూడా మహిళలే ఉన్నందున అర్థం చేసుకొని శాంతించాలని కోరారు. తప్పును గ్రహించి కొండా సురేఖ వెనక్కి తగ్గారన్నారు. అందుకే వివాదాన్ని ముగిస్తే సమంజసంగా ఉంటుందన్నారు. అదే టైంలో కొండా సురేఖపై కేటీఆర్ చేసిన కామెంట్స్, ట్వీట్‌లను కూడా పరిశీలించాలని సూచించారు.

- మిగతా 2వ పేజీలో



## పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు

### సింగిల్ బెంచ్ తీర్పు కొట్టివేత కుదరదన్న హైకోర్టు

### 24న వాదనలు వింటామని స్పష్టం చేసిన ధర్మాసనం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు మరో కీలక పరిణామం జరిగింది. గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేయాలన్న

మిగతా 2లో

## హెచ్‌సిఎలో అక్రమాల కేసు

### అజారుద్దీన్‌కు ఇడి నోటీసులు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ క్రికెట్ అసిసోయేషన్‌కు అజరుద్దీన్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో అక్రమాలు జరిగాయని నమోదైన అవినీతి కేసుల్లో ఈడీ కూడా విచారణ చేపట్టింది. అక్రమ నగదు లావాదేవీలు జరిగాయని కేసు నమోదు చేసి మాజీ హెచ్‌సీఏ అధ్యక్షుడు అజహరుద్దీన్‌కు నోటీసులు జారీ చేసింది.



## ఫామ్‌హౌస్‌ల కోసమే మూసీ ముసుగు!

### మూసీ బాధితుల కోసం ఓ 500 కోట్లు ఇవ్వండి

### 1500 కోట్ల పార్టీ సొమ్ములో తీసి ఇవ్వవచ్చు కదా

### మూసీ అభివృద్ధికి ప్రత్యామ్నాయం చూపితే సిద్ధమే

### తప్పులు...అప్పులను సరిదిద్దుతూ పోతున్నాం

### పదేళ్లపాటు కంటోన్మెంట్‌ను ఎందుకు పట్టించుకోలే

### బిఆర్ఎస్ తీరుపై నిప్పులు చెరిగిన సిఎం రేవంత్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ నగరాన్ని కాపాడాలన్న ఉద్దేశంతోనే హైడ్రా, మూసీ ప్రాజెక్టులను తీసుకువచ్చామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. కిరాయి మనుషులతో బీఆర్ఎస్ నేతలు చేసే హడావుడి తెలంగాణ సమాజం గమనిస్తోందని చెప్పారు. పదేళ్ల బీఆర్ఎస్ నేతలు దోచుకున్న సొమ్ము వాళ్ల పార్టీ ఖాతాలో రూ.1500 కోట్లు మూలుగుతున్నాయని విమర్శించారు. అందులోంచి రూ.500 కోట్లు మూసీ ప్రాంత పేదలకు పంచి పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. ప్రత్యామ్నాయం ఏం చేయాలో చెప్పాలని అన్నారు. ప్రభుత్వం వినడానికి సిద్ధంగా ఉందని అన్నారు. హైడ్రాపై అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు ఎందుకు మాట్లాడలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఇకపోతే కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో చేసింది తప్పులు..

- మిగతా 2వ పేజీలో

## పడిపోతున్న ప్రభుత్వ ఆదాయం సీఎం పాలనా వైఫల్యానికి నిదర్శనం

### ఇంకా శుద్ధి ఎందుకు, లక్షన్నర కోట్ల ఖర్చు ఎందుకు?:కేటీఆర్

### నమామి గంగేకు కిలోమీటరుకు రూ.17 కోట్లు, మూసీకి 2,700 కోట్లా?

### రేవంత్ ధన దాహం, కుంభకోణాలకు సామాన్యులు బలి అవుతున్నారు



హైదరాబాద్: 'మూసీ మురికి అంతా వాళ్ల నోట్లోనే.. ఇంకా శుద్ధి ఎందుకు, లక్షన్నర కోట్ల రూపాయల ఖర్చు ఎందుకు'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ నేతలను ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్, మంత్రులు తనపై చేస్తున్న వ్యాఖ్యలపై మండిపడ్డారు. తన వ్యక్తిత్వాన్ని హననం చేసేలా వ్యాఖ్యలు చేసిన ఓ మంత్రికి లీగల్ నోటీసులు పంపించానని, కాంగ్రెస్ పార్టీ రాజకీయ వికారాలకు పాల్పడుతోందని అన్నారు. సీఎంతో పాటు తనపై వ్యాఖ్యలు చేసిన మంత్రిని మానసిక ఆరోగ్య నిపుణుల వద్దకు లేదా మానసిక వైద్యుల వద్దకు పంపాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని ఆయన కోరారు.

మిగతా 2లో

## సనాతన ధర్మం గురించి మాట్లాడితే అవహేళనా

### ప్రాయశ్చిత్త దీక్ష చేపడితే కూడా అవహేళన చేస్తారా

### తిరుమల అపచారం గురించి మాట్లాడితే పట్టించుకోరా

### సరిద్దమని చెప్పినా వినకపోవడంతోనే 11 సీట్లకు పరిమితం

### సనాతన ధర్మాన్ని మట్టిలో కలిపేస్తామన్న వారితోనే నా గొడవ

### హిందూమతానికి అన్యాయం గురించి మాట్లాడకుండా ఉండలేను

### సనాతన ధర్మం కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమే

### హిందువులు అంతా ఐక్యం కావాల్సిన సమయమిది

### తిరుపతి వారాహి సభలో పవన్ కళ్యాణ్ అవేశపూరిత ప్రసంగం



**తిరుపతి, (క్రైమ్ మిర్రర్):** సనాతన ధర్మాన్ని మట్టిలో కలిపేస్తామన్న వారితో గొడవ పెట్టుకోవడానికే తిరుపతికి వచ్చానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. సనాతన ధర్మాన్ని అవహేళన చేయడం సూడో సెక్యులిరిస్టులకు అలవాటయ్యిందని అన్నారు. తాను హిందువునే అయినా ఇతర మతాలను గౌరవిస్తానిన అన్నారు. ఇతర మతాలను గౌరవించేది సనాతన ధర్మమని వివరించారు. తిరుపతిలో ఏర్పాటు చేసిన వారాహి సభలో ఆయన మాట్లాడారు. ఏడుకొండల వారికి అపచారం జరిగితే మాట్లాడకుండా ఎలా ఉంటాం. అన్నీ ఓట్ల కోసమే చేస్తామా? ఓట్ల కోసమే మాట్లాడతామా? నా జీవితంలో ఇలా మాట్లాడే రోజు వస్తుందని ఊహించలేదు. నాకు అన్యాయం జరిగితే బయటకు రాలేదు. తిరుమలలో అపచారం జరుగుతోంది.. సరిదిద్దండి అని గతంలో చెప్పా. పట్టించు కోలేదు. అందుకే 11 సీట్లకే పరిమితమయ్యారు. ధర్మాన్ని మనం రక్షిస్తే ధర్మం మనల్ని రక్షిస్తుంది.

మిగతా 2లో



## 15 శాతం గ్రోత్ రేట్ లక్ష్యంగా పనిచేయాలి

### గత అయిదేళ్లలో తలసరి ఆదాయంలో తగ్గిన వృద్ధి రేటు

### ప్రజల జీవన ప్రమాణాలు పెంచే కార్యక్రమాలపై దృష్టి

### జీఎస్డీపీపై సచివాలయంలో చంద్రబాబు నాయుడు సమీక్ష

అమరావతి: ప్రభుత్వంలో వివిధ శాఖల్లో నూతన పాలసీలతో అన్ని రంగాలను గాడిన పెట్టి మళ్లీ ఆర్థిక వృద్ధి సాధించాలని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. 15 శాతం గ్రోత్ రేట్ లక్ష్యంతో ప్రభుత్వం పనిచేయాలని అధికారులకు సూచించారు. వ్యవసాయ అనుబంధ రంగాలు, పారిశ్రామిక రంగం, సేవల రంగంలో వృద్ధి పై సచివాయలంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఆయా శాఖల అధికారులు గత 10 ఏళ్ల కాలంలో పరిస్థితులను వివరించారు.

మిగతా 2లో





# ఫామ్‌హౌస్‌ల కోసమే మూసీ ముసుగు!



అప్పులే.. వీటితో తెలంగాణ నిండా మునిగిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఆ తప్పులు... అప్పులను సరిదిద్దుతూ ముందుకు వెళ్తున్నామని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నవారు కంటోన్మెంట్ సమస్యలను ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చాక కేంద్రానికి భూ బదలాయింపు ద్వారా కంటోన్మెంట్ ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కల్వకుంట్ల కుటుంబం అధికారంతో పాటు విచక్షణ కొల్పోయిందని ఎద్దేవా చేశారు.. పదేళ్లు నిరుద్యోగుల ఉసురు పోసుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. అందుకే ప్రజలు కేసీఆర్ ఉద్యోగం ఊడగొట్టారని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి వచ్చాక ఉద్యోగ నియామకాలు చేపట్టామని స్పష్టం చేశారు. మూసీ మురుగులో బతుకుతున్న పేదలకు ఇళ్లు, రూ.25వేలు ఇచ్చి వారి ఆత్మగౌరవాన్ని పెంచుతున్నాం. బీఆర్ఎస్ నేతల ఫాంహౌస్‌లను కాపాడుకోవడానికే పేదల ముసుగు అడ్డం పెట్టుకుంటున్నారు. మాజీ మంత్రి కేటీఆర్ అక్రమంగా నిర్మించిన ఫాంహౌస్‌లు కూల్చాలా వద్దా? మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముగ్గురు కొడుకులకు ఫామ్ హౌస్‌లు ఉన్నాయి. వాటిని కూలగొట్టాలా వద్దా..? ఫాంహౌస్‌లు కూలుతాయనే పేదలను అడ్డు పెట్టుకుంటున్నారు. నల్లచెరువులో, మూసీనది ఒడ్డున ప్లాట్లు చేసి అమ్మింది బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాదా..? 20ఏళ్లు ప్రజల్లో తిరిగిన వాన్ని నాకు పేద ప్రజల కష్టాలు తెలియదా? మూసీని అడ్డుపెట్టుకుని ఎంతకాలం తప్పించుకుంటారు..? జవహర్ నగర్‌లో 1000 ఎకరాలు ఉంది... రండి పేదలకు పంచి ఇందిరమ్మ ఇళ్లు కట్టిద్దాం. ఇక్కడి ఎంపీ ఈటల రాజేందర్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దగ్గర నుంచి ఏం తీసుకువస్తారో చెప్పాలి. సబర్మతి రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేయొచ్చు కానీ.. మూసీని అభివృద్ధి చేయొద్దా ఈటలా? కేటీఆర్, హరీష్‌రావులు మాట్లాడిన జిరాక్స్ కాపీ తీసుకుని ఈటల మాట్లాడుతున్నారు. పార్టీ మారినా ఈటలకు పాత వాసనలు పోలేదు. మూసీ పరివాహక ప్రాంతాల పేదలకు ఇళ్లు తీసుకురావడానికి మోదీ దగ్గరకు వెళ్దాం రండి... నాకు రావడానికి ఎలాంటి భేషజాలు లేవు.. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు రావాలి. నగరంలో చెరువులు, ఆక్రమణల లెక్క తీద్దాం రండి... వందలాది గొలుసుకట్టు చెరువులు ఆక్రమణకు గురయ్యాయి. దీంతో వరదలు వచ్చి లక్షలాది కుటుంబాలు ఆగమవుతున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే చెరువులు, నాళాలు మూసుకు పోయాయి.. ఇలాగే చూస్తే.. ఇంకొన్నాళ్లకు మూసీ కూడా మూసుకుపోతుంది.. రాజకీయాల్లో నాకు లోతు తెలియక కాదు.. భాగ్యనగరానికి మంచిభవిష్యత్‌ను అందించేందుకే మా చర్యలు.. పేదల దుఃఖం నాకు తెలుసు.. పేదవాడి కన్నీళ్లు చూడాలని మేం కోరుకోవడంలేదు. ప్రతీ పేదవాడికి ప్రత్యామ్నాయం చూపించడమే మా ప్రభుత్వ ఉద్దేశం.. చెరువులు, నాళాలు, మూసీ ఆక్రమణలు తొలగించాల్సిందే... పేదలకు ఎలా న్యాయం చేద్దామో మీరు చెప్పండి... మీ పదేళ్ల పాలన దోపిడీకే పనికి వస్తుందా...? పదేళ్లు పాలించామని, అనుభవం ఉందని చెబుతున్న వారు పేదలకు ఏం చేద్దామో చెప్పాలి. మొత్తం మంత్రివర్గాన్ని తీసుకువస్తా.. మోదీ వద్దకు తీసుకెళ్లి ఈటల రాజేందర్ రూ.25వేల కోట్లు నిధులు ఇప్పించగలరా... ఇళ్లు లేని పేదలకు ఇళ్లు ఇవ్వడం నేరమా? విషాన్ని దిగమింగుతున్న నల్లగొండ ప్రజలను కాపాడాలని అనుకోవడం తప్పా. మీకు ఓటు వేయనందుకు నల్లగొండ ప్రజలను చంపేయాలని చూస్తారా? మీలాంటి వారి కోసం బుల్డోజర్లు అవసరం లేదు. రాజకీయాల కోసం మూసీ ప్రాజెక్టు చేపట్టలేదు.. హైదరాబాద్ భవిష్యత్ కోసమే మేం ఈ ప్రాజెక్టు చేపడుతున్నాం. సంచులు తీసుకున్నవారికే సంచుల గురించి తెలుస్తుంది.. ఇళ్లు తొలగిస్తే ఎవరైనా సంచులు ఇస్తారా? తిట్లు తప్ప. దోపిడీ సొమ్ముతో కేటీఆర్ అడ్డగోలు పనులు చేస్తే ప్రజలు క్షమించరని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు.

## హెచ్‌సిఎలో అక్రమాల కేసు

అయితే ఈడీ ఎదుట హాజరయ్యేందుకు తనకు సమయం కావాలని అజరహద్దీన్ కోరినట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం అజారుద్దీన్ కాంగ్రెస్ పార్టీ నేతగా ఉన్నారు. ఆయన గత ఎన్నికల్లో జూబ్లిహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలతో చాలా కాలంగాపాటు నిషేధానికి గురైన అజహరుద్దీన్ ..నిషేధ కాలం తర్వాత క్రికెట్ రాజకీయాల్లోకి వచ్చారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేన్ అధ్యక్షుడిగా గెలిచారు. అయితే ఆయన హయాంలో అనేక అవకతవకలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. 2019 నుంచి 2023 వరకు ఆయన అధ్యక్షుడిగా ఉన్నారు. ఈ సమయంలో జరిగిన అవకతవలపై అనేక ఆరోపణలువచ్చాయి. సభ్యుల మధ్య కూడా తీవ్ర విబేధాలు రావడంతో న్యాయస్థానం జస్టిస్ లావు నాగేశ్వరరావు కమిషన్ నియమించింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఉప్పల్ స్టేడియంలో వివిధ సామగ్రి కొనుగోళ్లలో కోట్ల రూపాయల గోల్ మాల్ జరిగిందని అజారుద్దీన్‌పై సంఘంలోనితోటి సభ్యులే ఆరోపణలుచేశారు. హెచ్‌సీఏలో కోట్ల రూపాయల నిధులు గోల్‌మాల్ చేశారని టెండర్ల పేరుతో థర్డ్ పార్టీకి నిధులు కట్టబెట్టారని అజారుద్దీన్‌పై కేసు కూడా నమోదు కావడంతో ఏసీబీ విచారణ చేస్తోంది. అగ్నిమాపక పరికరాలు, క్రికెట్ బంతులు, బకెట్ కుర్చీలు, జిమ్ సామాగ్రితో సహా అనేక పరికరాల కొనుగోలు వ్యవహారంలో అవకతవకలు జరిగినట్లు సాక్ష్యాలు వెల్లడి కావడంతో రాచకొండ పోలీసులు ఆయనపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ కేసుల్లోనే ఈడీ కూడా రంగంలోకి దిగింది. తెలంగాణ ఏసీబీ అధికారులు నమోదు చేసిన కేసుల్లో ఇరవై కోట్ల వరకూ అక్రమ లావాదేవీలు జరిగాయని గుర్తించింది. అయిత అజహరుద్దీన్ ఈడీ ఏదుటకు హాజరయ్యేందుకు తటపటాయి స్తున్నారు. కాంగ్రెస్ రాజకీయల్లో గతంలో యూపీ నుంచి ఓ సారి పోటీ చేసి ఎంపీగా గెలిచారు. తర్వాత రాజస్థాన్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. మరోసారి గెలవలేకపోయారు. ఎమ్మెల్యేగా పోటీ చేసినా విజయం దక్కలేదు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు

అసెంబ్లీ సెక్రటరీ అభ్యర్థనను హైకోర్టు డివిజన్ బెంచ్ తిరస్కరించింది. స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ విషయంపై ఈనెల 24న వాదనలను వింటామని తెలిపింది. బీఆర్ఎస్ పార్టీ తరఫున విజయం సాధించి అధికార కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి సహా పలువురు వేసిన పిటిషన్ హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. నెల రోజులు క్రితం సెప్టెంబర్ 9న విచారణ సందర్భంగా అసెంబ్లీ సెక్రటరీకి, స్పీకర్‌కు సూచనలు చేసింది. నెల రోజుల్లో నిర్ణయం తీసుకొని షెడ్యూల్‌ను బెంచ్ ముందు ఉంచాలని ఆదేశించింది. లేకుంటే సుమోటోగా తామే ఓ నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ అసెంబ్లీ సెక్రటరీ హైకోర్టు డివిజన్ బెంచ్‌కు వెళ్లారు. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులపై స్టే ఇవ్వాలని కోరారు. ఇప్పటికిప్పుడు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం కుదరని చెప్పేసింది. తదుపరి వాదనలు 24న వింటామని పేర్కొంది. హైకోర్టులో ఏప్రిల్‌లో పిటిషన్ వేసే నాటికి బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు పార్టీ మారారు. వాళ్లపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలంటూ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్లు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద, బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై ఆగస్టు 7న వాదనలు పూర్తి అయ్యాయి. తర్వాత తీర్పును హైకోర్టు సింగిల్ బెంచ్ రిజ్వర్ చేసింది. సెప్టెంబర్ 9న సోమవారం నాడు తీర్పు వెలువరించింది. ఏప్రిల్ తర్వాత మరికొందరు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలా వెళ్లి వచ్చిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని పీఏసీ ఛైర్మన్‌గా కూడా చేయడం ఈ మధ్య కాలంలో పెను వివాదానికి కారణమైంది. ఆ టైంలో కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య తీవ్ర వార్ నడిచింది. తాను ఇంకా బీఆర్ఎస్‌లోనే ఉన్నానంటూ అరికెపూడి వాదిస్తుంటే...లేదు పార్టీ మారుతున్నట్టు కండువా కూడా మార్చుకున్నారని ఆరోపిస్తూ వస్తోంది బీఆర్ఎస్. ఈ వివాదాలు నడుస్తుండగానే అసెంబ్లీ సెక్రటీ అభ్యర్థను హైకోర్టు డివిజన్ బెంచ్ తిరస్కరించడంతో తర్వాత ఏం జరగనుందనే ఆసక్తి మొదలైంది.

## చిత్రసీమలో చిచ్చు రేపిన కొండా సురేఖ వ్యాఖ్యలు

కాంగ్రెస్ నేతలు, మంత్రులు, కాంగ్రెస్ కార్యకర్తలకి కూడా మహేష్ కుమార్ గౌడ్ పలు సూచనలు చేశారు. వివాదాల జోలికి పోవద్దని సూచించారు. ఏదైనా విషయంపై మాట్లాడే టైంలో జాగ్రత్తగా ఉండాలని హితవుపలికారు. పదాలు వాడే క్రమంలో కంట్రోల్డ్‌గా ఉండాలన్నారు. కేటీఆర్‌పై తీవ్రంగా విమర్శలు చేసే క్రమంలో అక్కినేని ఫ్యామిలీ, సమంతపై కొండ సురేఖ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అయితే ఇవి పెను దుమారానికి కారణమయ్యాయి. ఆమె మీద ఫైర్ అవుతూ తెలుగు ఇండస్ట్రీలోని పెద్దలంతా గళం విప్పారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు ఇలాంటి కామెంట్స్ చేయడం ఏంటని ప్రశ్నించారు. అటు అక్కినేని ఫ్యామిలీ కూడా తమను రాజకీయాల్లోకి లాగొద్దని అభ్యర్థించారు. సమంత కూడా ఘాటుగా స్పందించారు. వివాదం ముదురుతుందని గ్రహించిన తెలంగాణ కాంగ్రెస్ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. బుధవారం రాత్రి కొండా సురేఖతో మాట్లాడి వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టే చర్యలు చేపట్టాలని సూచించారు. దీంతో వెంటే సమంతను ట్యాగ్ చేస్తూ కొండా సురేఖ ట్వీట్ చేశారు. తను తప్పుగా మాట్లాడినట్టు అనిపిస్తే తన కామెంట్స్‌ను వెనక్కి తీసుకుంటానంటూ చెప్పుకొచ్చారు.

## పడిపోతున్న ప్రభుత్వ ఆదాయం

### సీఎం పాలనా వైఫల్యానికి నిదర్శనం

రాష్ట్రంలోని అనేక అంశాలకు సంబంధించి కేటీఆర్ గురువారం సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్'లో వరుస పోస్ట్‌లు చేశారు. గంగానది ప్రక్షాళన కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'నమామి గంగే' ప్రాజెక్టుకు కిలోమీటరుకు రూ.17 కోట్ల చొప్పున ఖర్చువుతుండగా, మూసీ సుందరీకరుణకు మాత్రం కి.మీ.కు రూ.2,700 కోట్లు ప్రతిపాదించారన్నారు. ఇది సుందరీకరణ ప్రాజెక్టు కాదని, ప్రజాధనాన్ని లూటీ చేసే పథకమని విమర్శించారు.కష్టపడి పైసా పైసా కూడబెట్టుకుని, బ్యాంకు నుంచి అప్పు తెచ్చి మరీ కట్టుకున్న గూడును ప్రభుత్వం ఎప్పుడు కూల్చుతుందో అన్న భయంతో సామాన్యులు ప్రాణాలు వదులుతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. గుండెలు ఆగిపోతున్నా, కుటుంబాలు చెల్లా చెదురవుతున్నా ప్రభుత్వం మాత్రం ఇళ్ల కూల్చివేతలపై తగ్గడం లేదన్నారు. ఉమ్మడి కుటుంబాలను రోడ్డుకు ఈడ్చి చిచ్చు పెట్టిన మూరు?డు సీఎం రేవంత్‌రెడ్డి అని మండిపడ్డారు.

# 15 శాతం గ్రోత్ రేట్ లక్ష్యంగా పనిచేయాలి



గత పభుత్వం విధ్వంసకర విధానాలతో అన్ని రంగాలు తిరోగమనంలోకి వెళ్లాయని....దీంతో ఆర్థిక వ్యవస్థ కుదేలయ్యిందని సీఎం అన్నారు. నేడు ప్రతిశాఖలో కొత్త పాలసీలు తీసుకువస్తున్నామని..వీటిని సమర్థవంతంగా అమలు చేసి ఆర్థిక పురోగతి సాధించాలని సీఎం అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంతో పాటు..ప్రజలపై అదనపు భారం లేకుండా ప్రభుత్వ ఆదాయం పెంచే విధానాలను అమలు చేయాలని సీఎం అన్నారు. వ్యవసాయం రంగంలో సమగ్ర యాంత్రీకరణ ద్వారా సాగు ఖర్చులు తగ్గించవచ్చన్నారు. ప్రభుత్వం అంటే పథకాలు ఇవ్వడం మాత్రమే కాదని...ఆయా రంగాలను బలోపేతం చేసి ప్రజల ఆదాయాలను పెంచడం ముఖ్యమని అన్నారు. 2014 తరువాత విభజన కష్టాలు ఉన్నా నాడు తీసుకున్న నిర్ణయాలతో రాష్ట్రం 13.7 శాతం గ్రోత్ రేట్ సాధించిందని...అయితే తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వ రివర్స్ నిర్ణయాలతో వృద్ధి రేటు 10.59 శాతానికి తగ్గిందని సీఎం అన్నారు. 2019లో తెలంగాణతో పోల్చితే ఎపి జిఎస్డిపిలో వ్యత్యాసం కేవలం 0.20 శాతం ఉండేదని....ఆ వ్యత్యాసం 2024కు 1.5 శాతానికి పెరిగిందని సిఎం అన్నారు. 2014-15 మధ్య ఎపి ప్రజల తలసరి ఆదాయం రూ.93,903 ఉండగా....నాటి తెలుగుదేశం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో తలసరి ఆదాయం 2019 నాటికి రూ.1,54,031 పెరిగిందని సిఎం అన్నారు. తెలుగుదేశం హయాంలో తలసరి ఆదాయం వృద్ధి 13.21 శాతం ఉండగా..గత ప్రభుత్వంలో అది 9.06 శాతం మాత్రమే నమోదు అయ్యింది. ప్రజల తలసరి ఆదాయంలో వృద్ధి పడిపోయి.....ప్రజల జీవన ప్రమణాలు దెబ్బతిన్నాయన్నారు. నాడు తెలంగాణకు ఎపి మధ్య తలసరి ఆదాయంలో వ్యత్యాసం కేవలం 0.16 శాతం మాత్రమే ఉంటే...గత ప్రభుత్వంలో అది 1.84 శాతానికి పెరిగిందన్నారు. దక్షిణాది రాష్టాల్లో ఎపి తలసరి ఆదాయంలో 5వ స్థానంలో ఉందని సిఎం అన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ శాఖలు విజన్ సిద్ధం చేసుకుని నిర్ధిష్ట లక్ష్యాలతో పనిచేయాలని సిఎం అధికారులకు సూచించారు. కొన్ని శాఖలు బాగా వెనకబడి ఉన్నాయని....వారు యాక్టివ్ కావాల్సిన అవసరం ఉందని సూచించారు. త్వరలో ఈ మూడు రంగాల్లో లక్ష్యాలపై ప్రణాళికలతో రావాలని సిఎం అధికారులను ఆదేశించారు. జనవరిలో పి 4 విధానాన్ని ఆచరణలోకి తెస్తున్నామన్నారు. ఈ విధానం ద్వారా సమాజంలో ఆర్థికంగా ఉన్నత స్థానంలో ఉన్నవారు ఆర్థికంగా అట్టడుగున ఉన్న 10 శాతం మందని పైకి తెసుకువచ్చేందుకు సహాయం చేయాలన్నారు. ప్రభుత్వం ఇచ్చే పథకాలతో పాటు....సంపన్నులు, సంస్థలు సిఎస్ఆర్ ద్వారా పేదల జీవన ప్రమాణాలు పెంచడానికి, వారికి అవకాశాలు కల్పించడానికి మెంటార్‌లా దోహద పడాలన్నారు.

## సనాతన ధర్మం గురించి మాట్లాడితే అవహేళనా

కలియుగంలో ధర్మానికి ప్రతిరూపం వేంకటేశ్వరస్వామి అని అన్నారు. ఇతర మతాలను చూసి నేర్చుకోవాలి. సనాతన ధర్మానికి కొన్ని దశాబ్దాలుగా అవమానం జరుగుతూనే ఉంది. మనం గౌరవం ఇవ్వడంలేదు. సనాతన ధర్మాన్ని మట్టిలో కలిపేస్తామన్న వారితో గొడవ పెట్టుకోవడానికే వచ్చా. డిప్యూటీ సీఎంగా, జనసేన అధినేతగా ఇక్కడికి రాలేదు. హిందువుగా.. భారతీయుడిగా ఇక్కడికి వచ్చా. భిన్నత్వంలో ఏకత్వం చూపేది సనాతనధర్మం. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందని ప్రాయశ్చిత్త దీక్ష చేపడితే అవహేళన చేశారు. తిరుమలకు వెళ్తే నా కుమార్తెతో డిక్లరేషన్ ఇప్పించా. నేను సనాతన ధర్మాన్ని పాటిస్తే అవహేళన చేసి మాట్లాడుతున్నారు. సనాతన ధర్మం కోసం ఏదైనా వదులుకుంటా అని పవన్ కల్యాణ్ అన్నారు. దేశంలో హిందూ దేవుళ్లకు వ్యతిరేకంగా చాలా దాడులు జరిగాయి. రాముడిని తిడితే నోరెత్తకూడదు.. మనది లౌకికవాద దేశం అంటారు. ఇతర మతాల్లో వాళ్ల దేవుడిని తిడితే వదిలేస్తారా? లౌకికవాదం పేరుతో హిందువుల నోరు నొక్కేస్తున్నారు. హిందువులకు అన్యాయం జరిగితే మాట్లాడే హక్కు లేదు? సనాతన ధర్మాన్ని సూడో సెక్యులరిస్టులు విమర్శిస్తున్నారు. సనాతన ధర్మం, హిందూ దేవుళ్లను విమర్శించే వారు ఎక్కువయ్యారు. ఇస్లాం దేశాల మాటలు సూడో సెక్యులరిస్టులకు వినపడవు. బంగ్లాదేశ్.. ఇస్లాం రాజ్యంగా ప్రకటించుకున్నా ఎవరూ మాట్లాడరు. సనాతన ధర్మాన్ని అంతం చేయాలని కొంతమంది అనుకుంటున్నారు. మనం పళ్ల బిగువున బాధను భరించాలా? మన సమాజంలో ఐక్యత లేకపోవడమే దీనికి కారణం. మన మతం గురించి మాట్లాడుకోవాలంటేనే భయపడే పరిస్థితికి వచ్చాం. ధైర్యం, వీరత్వమే సమాజ వికాసానికి మూలం. హిందూ సమాజాన్ని కులాలు, ప్రాంతాల వారీగా విభజించారు. హిందువులంతా ఏకమయ్యే సమయం వచ్చింది. సనాతన ధర్మానికి రంగు, వివక్ష లేదు.. ఇదంతా మెకాలే తీసుకువచ్చిన వివక్ష. సనాతన ధర్మానికి హాని తలపెట్టేవారు జాగ్రత్తగా ఉండాలి. ఈ సారి ఎన్నికలు వస్తే వారిని 11 నుంచి ఒక సీటుకు పరిమితం చేద్దాం. తిరుమల ప్రసాదాల్లో నిబంధనల ఉల్లంఘనపైనే మా ఆవేదన. గత ప్రభుత్వంలో తితిదే బోర్డు తీసుకున్న నిర్ణయాలను ప్రశ్నిస్తున్నాం. జగన్ హయాంలో ఉన్న తితిదే బోర్డు వైఖరిపైనే మా ఆరోపణలు. వైవీ సుబ్బారెడ్డి హయాంలో రూ.10వేలు తీసుకుని రూ.500లకు రశీదు ఇచ్చేవారు. గత ప్రభుత్వం చేసిన దాంట్లో లడ్డూ ప్రసాదం కల్తీ అనేది చిన్న విషయం. గుమ్మడికాయల దొంగ అంటే మీరు భుజాలు తడుముకుంటున్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులను కూడా తిట్టే రకం మీరు. దర్యాప్తు చేయాలని కోరితే రాజకీయాలు చేస్తున్నామం టున్నారు. మీరు చేసిన పాపాలు ఏమిటో ఆ స్వామివారే చెబుతారు. స్వామివారి నిజరూప దర్శనం జరిగినప్పుడు తెలుస్తుంది. పాత ఈవో ధర్మారెడ్డి ఏమయ్యారు? ఎందుకు మాట్లాడరు? ఆచారాలు పాటించని వ్యక్తి తితిదే ఈవోగా ఎందుకు ఉన్నారు? సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డి ఎందుకు స్పందించరు.

## రైతాంగానికి అండగా రేవంత్ ప్రభుత్వం


**రానివారికి 2లక్షల రుణమాఫీని పూర్తి చేస్తాం**

**గజ్వేల్ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణంలో మంత్రి తుమ్మల**

సిద్దిపేట: తల తాకట్టు పెట్టి అయినా రైతాంగానికి అండగా ఉంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. త్వరలోనే రూ. 2 లక్షల రుణ మాఫీనీ పూర్తిచేస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. గురువారం నాడు గజ్వేల్ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొండా సురేఖ, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగించిన మంత్రి తుమ్మల గత ప్రభుత్వాలు రైతు రుణమాఫీపై మాట కూడా మాట్లాడలేదు. దేశంలో ఏ రైతు పండించని పంటలు మన రైతులు పండిస్తున్నారు. ప్రతి గింజను మార్కెట్ ధర కంటే ఎక్కువకు ప్రభుత్వమే కొని రైతులను ఆదుకుంటాం. రైతును దగా చేసిన వాళ్ల మాటలు నమ్మవద్దు. మేము ఇచ్చిన హామీలన్నింటినీ పూర్తిగా అమలు చేస్తాం. సంవత్సరం లోపు రూ. 300 కోట్లతో జిల్లాలో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ఓపెన్ చేస్తాం అన్నారు. పామ్ ఆయిలో రాష్ట్రంలో, దేశంలోనే సిద్దిపేట జిల్లా మొదటిస్థానంలో ఉండాలి. ఇతర దేశాల నుండి లక్ష కోట్లు పెట్టు ఆయిల్ కొంటున్నాము. ఇప్పటికే 11 వేల ఎకరాలు సాగు అవుతుంది. ఇంకా 11 వేల ఎకరాలకు పెంచాలి. భారత దేశానికి కావలసిన ఆయిల్ మొత్తం తెలంగాణ ఇస్తుందని రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి చెప్పారని మంత్రి తుమ్మల చెప్పుకొచ్చారు. రైతాంగానికి ఎక్కడ ఇబ్బంది వచ్చినా వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మరోమంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు 1వ తేది నుండి అందుబాటులోకి వస్తాయి. గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ అనేక అబద్ధపు హామీలు ఇచ్చారు. నాటి ప్రభుత్వంలో ప్రజలను ఇబ్బందులకు గురి చేసే విధంగా రాచరికపు నిర్ణయాలు తీసుకున్నారు. శాసన సభ్యునీ హోదాలో ఇంత వరకు నియోజకవర్గంలో అడుగుపెట్టలేదు. బీజేపీ, బీఆర్ఎస్ రైతు వ్యతిరేఖ చట్టాలు తీసుకువచ్చాయి. దేశ ఆర్థిక వ్యవస్థకు రైతాంగం అండగా ఉంది. గత ప్రభుత్వం రైతాంగానికి ఇవ్వవలసిన పనిముట్లను వాళ్ళ కార్యకర్తలకు ఇచ్చారు.

## కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోండి

### నాంపల్లి కోర్టులో కేసు దాఖలు చేసిన నాగార్జున



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై హీరో నాగార్జున నాంపల్లి కోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు నాంపల్లి కోర్టులో నాగార్జున పరువు నష్టం దావా వేశారు. తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్టను దెబ్బతీసేలా కొండా సురేఖ వ్యాఖ్యలు చేశారంటూ నాగార్జున న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో నాగార్జున కోరారు. శుక్రవారం నాగార్జున పిటిషన్‌పై కోర్టు విచారణ జరిపే అవకాశం ఉంది. 'మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు అసంబద్ధం. అబద్ధం' అని సినీ నటుడు అక్కినేని నాగార్జున ఇప్పటికే ఎక్స్ వేదికగా స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. 'రాజకీయాలకు దూరంగా ఉండే సినీప్రముఖుల జీవితాలను, మీ ప్రత్యర్థులను విమర్శించేందుకు వాడుకోకండి.. సాటి మనుషుల వ్యక్తిగత జీవితాలను గౌరవించండి' అని సూచించారు. సురేఖ వ్యాఖ్యలను బుధవారం ఎక్స్ వేదికగా ఆయన ఖండించారు. బాధ్యత కలిగిన పదవిలో ఉన్న మహిళగా మంత్రి కొండా సురేఖ వాఖ్యలు తమ కుటుంబం పట్ల, చేసిన ఆరోపణలు పూర్తిగా అసంబద్ధమని, అబద్ధమని తేల్చిచెప్పారు. తక్షణమే ఆమె తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.తమ కుటుంబంపై మంత్రి కొండా సురేఖ చేసిన అసంబద్ధ వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి సినీనటుడు అక్కినేని నాగార్జున సతీమణి, నటి అకినేని అమల ఫిర్యాదుచేశారు. తన కుటుంబంపై సురేఖ అసత్య ఆరోపణలు చేశారని మండిపడ్డారు. రాజకీయ వివాదాల్లోకి తమను లాగవద్దని, తన భర్త గురించి నిరాధార ఆరోపణలు చేయడం సిగ్గుచేటని ఘాటుగా స్పందించారు.

# సంక్షేమ పథకాల కోసమే డిజిటల్ కార్డులు


### అందరికీ పథకాలు అందుబాటు కోసమే ఈ పథకం
### సిక్ విలేజ్ ప్రాంగణంలో ప్రారంభించిన సిఎం రేవంత్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సంక్షేమ పథకాల అమలు కోసం డిజిటల్ కార్డులు అవసరమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ సిక్ విలేజ్ ప్రాంగణంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న డిజిటల్ కార్డులను గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... సంక్షేమ పథకాలు అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో కుటుంబ డిజిటల్ కార్డులు ప్రవేశపెట్టినట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు.గత కేసీఆర్ ప్రభుత్వంలో రేషన్‌కార్డు కోసం పదేళ్లు ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరిగారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ అధికారంలో ఉంటే రేషన్‌కార్డు రాదని కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని తెలిపారు. కొత్త రేషన్‌కార్డులు లేకపోవడంతో ప్రభుత్వ పథకాలు అందడం లేదని అన్నారు. ప్రతి పేదవాడికి ఈ కార్డు ఇవ్వాలన్న లక్ష్యంతో ఉన్నామని తెలిపారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు కుటుంబానికి రక్షణ కవచమని అన్నారు. కార్డులో కుటుంబానికి సంబంధించిన వివరాలు ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ గుర్తింపు నెంబర్ ఇచ్చి పథకాలు అమలు చేస్తామని తెలిపారు. ఆస్పత్రి రిపోర్టులు కూడా కార్డులోనే డిజిటల్‌గా ఉంటాయని చెప్పారు. పేదలకు సులభతరమైన సంక్షేమం అమలు చేయడమేతమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. 239 చోట్ల డిజిటల్ కార్డుల పథకం పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు.



## సుప్రీం తీర్పుకు భిన్నంగా రేవంత్ వైఖరి

### డిఎస్సీ ఫలితాల్లో అమలు కాని రిజర్వేషన్
### 9న నిరసలనకు మందకృష్ణ పిలుపు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సుప్రీం కోర్టు ఆగస్ట్ 1వ తేదీన ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పునకు సీఎం రేవంత్ రెడ్డి విరుద్ధంగా వ్యవరిస్తున్నారని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ చేసే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని సుప్రీం కోర్టు చెప్పిందని తెలిపారు. ఆ తీర్పు వెలువడిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి స్పందించారని.. ... అందరికన్నా ముందు తీర్పును స్వాగతించారని గుర్తుచేశారు. డీఎస్సీ ఫలితాలు విడుదల చేశారని .. 9 వ తేదీన నియామక పత్రాలు ఇస్తామన్నారని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన తర్వాత డీఎస్సీ పరీక్షలు జరిగాయని చెప్పారు. డీఎస్సీ ఫలితాలు ప్రకటించారని.. వర్గీకరణ విసయంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. చట్ట సభలో ఇచ్చిన మాటకి విరుద్ధంగా చేస్తున్నారని మండిపడ్డారు. సుప్రీం తీర్పు అనంతరం పంజాబ్ , తమిళనాడు ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కమిటీ వేసి అనంతరం అమలు చేస్తామని రేవంత్ చెప్పారని .. ఇప్పటి వరకు ఈ విషయంపై ఎందుకు నిర్ణయం తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అధిష్ఠానం ఒత్తిడి ఒకవైపు , ఇంకోవైపు రాష్ట్రంలో మాలల ఒత్తిడి వల్ల వర్గీకరణ అమల్లో వెనుకాడరని అన్నారు. 9 వ తేదీన నల్ల జెండాలతో అన్ని జిల్లాలో నిరసన తెలపాలని మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు.

## కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు ఊరట



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు రంగారెడ్డి కోర్టులో కాస్త ఊరట లభించింది. జానీ మాస్టర్‌కు కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. కేవలం ఐదు రోజులు మాత్రమే బెయిల్ మంజూరు చేస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. నేషనల్ అవార్డు తీసుకోవడం కోసం జానీ మాస్టర్‌కు ఈనెల 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు రంగారెడ్డి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ప్రస్తుతం చంచల్ గూడా జైలులో జానీ మాస్టర్ ఉన్నారు. బెయిల్ మంజూరు అయిన నేపథ్యంలో 6న జైలు నుంచి విడుదలయ్యే అవకాశం ఉంది. కాగా.. అసిస్టెంట్ మహిళా కొరియోగ్రాఫర్‌పై లైంగిక దాడి ఆరోపణలు ఎదుర్కొంటున్న జానీ మాస్టర్‌ను గత నెలలో పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. గోవాలో జానీ మాస్టర్‌ను రాజేంద్రనగర్ ఎస్‌వోటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గోవా స్థానిక కోర్టులో ప్రవేశపెట్టి పీటీ వారెంట్ తీసుకుని హైదరాబాద్‌కు తరలించారు. రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్‌పల్లిలోని 13వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ముందు హాజరుపరిచారు. పోలీసులు సమర్పించిన ఆధారాలను పరిశీలించి, ఇరువర్గా ల వాదనలూ విన్న న్యాయమూర్తి.. అక్టోబరు 3వ తేదీ వరకు (14 రోజుల) రిమాండ్ విధించారు. దీంతో ప్రస్తుతం చంచల్‌గూడ్ జైలులో ఉన్నారు. అలాగే జానీ మాస్టర్‌ను కస్టడీకి కోరుతూ పిటిషన్ దాఖలవగా.. నాలుగు రోజుల పాటు కస్టడీ విధిస్తూ రంగారెడ్డి కోర్టు తీర్పునిచ్చింది. దీంతో జానీమాస్టర్‌ను నాలుగు రోజుల పాటు నార్సింగ్ పోలీసులు విచారించారు. పోలీసుల కస్టడీలో బాధితురాలే తనను వేధింపులకు గురిచేసిందంటూ జానీ మాస్టర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాగే ఈ అంశానికి సంబంధించి జానీ మాస్టర్ భార్య సుమలత ఫిల్మ్ ఛాంబర్‌కు ఫిర్యాదు చేసింది. ఐదు సంవత్సరాలుగా నరకం అంటే ఏంటో తనకు చూపించిందని.. ఆత్మహత్యాయత్నం చేసుకునే వరకు తీసుకెళ్లిందని పేర్కొంది. తన భర్త జానీపై లేని పోనీ ఆరోపణలు చేసిన మహిళా కొరియోగ్రాఫర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు నేపథ్యంలో సుమలత నుంచి ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వివరణ కోరింది. దీంతో వివరణ ఇచ్చేందుకు నిన్న (బుధవారం) ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కమిటీ ముందు సుమలత హాజరయ్యారు. మహిళా కొరియోగ్రాఫర్‌కు సంబంధించిన అన్ని ఆధారాలను ఫిల్మ్ ఛాంబర్ కమిటీకి జానీ మాస్టర్ భార్య అందించారు. సుమలత దగ్గర

# వివాదం ముదరడంతో
# వెనక్కి తగ్గిన కొండా సురేఖ


### వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నట్లు వెల్లడి
### బేషరతుగా క్షమాపణలు కోరుతూ ప్రకటన



**వరంగల్,(క్రైమ్ మిర్రర్):** మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు వివాదాస్పదమవుతున్న వేళ.. ఆమె ఓ మెట్టు దిగొచ్చారు. అక్కినేని, సమంత కుటుంబానికి బాధించడం తన ఉద్దేశం కాదని ఆమె అన్నారు. ఈ మేరకు సమంత ఎక్స్ పోస్ట్‌కు మంత్రి సమాధానం ఇచ్చారు. సినీ రంగంలో సమంత ఎదిగిన తీరు తనకు ఆదర్శమన్నారు. 'మహిళా నాయకుల పట్ల ఓ నాయకుడి చిన్నచూపు ధోరణి ప్రశ్నించాలన్నదే నా ఉద్దేశం. మీ మనోభావాలు దెబ్బ తీయాలని కాదు. స్వశక్తితో మీరు ఎదిగిన తీరు నాకు ఆదర్శం. మీరు కానీ, మీ అభిమానులు కానీ మనస్తాపానికి గురైతే నా వ్యాఖ్యలను ఉప సంహరించుకుంటున్నా. క్షమించండి' అంటూ సమంతకు ఎక్స్‌లో రీపోస్ట్ చేశారు. భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తనపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంతో భావోద్వేగానికి గురైనట్లు మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఆయనపై విమర్శలు చేసే క్రమంలో అనుకోకుండా ఓ కుటుంబాన్ని ప్రస్తావించినట్లు చెప్పారు. హనుమకొండలో ఆమె మీడియాతో మాట్లాడారు. తనకు ఎవరిమీద వ్యక్తిగత ద్వేషం లేదన్నారు. ఆ కుటుంబ సభ్యులు పెట్టిన పోస్టు చూసి చాలా బాధపడినట్లు తెలిపారు. ఏ విషయంలో నేను బాధపడ్డానో.. ఆ విషయంలో మరొకరిని నొప్పించా నని తెలిసి వ్యాఖ్యలను బేషరతుగా ఉపసంహరించుకున్నాను. నేను పడిన బాధ వేరేవాళ్లు పడకూడదని ఈ నిర్ణయం తీసుకున్నాను. అప్పుడే దీనిపై స్పందిస్తూ ఎక్స్‌లో పోస్టు చేశాను. కేటీఆర్ విషయంలో మాత్రం తగ్గేది లేదు.. ఆయన క్షమాపణ చెప్పాల్సిందే. ఆయనే చేసిందంతా చేసి నన్ను క్షమాపణ చెప్పమనడం.. దొంగే.. దొంగా దొంగా అన్నట్లుగా ఉంది. కేటీఆర్ లీగల్ నోటీసుపై న్యాయపరంగా ముందుకెళ్తాం అని కొండా సురేఖ తెలిపారు. మాజీ మంత్రి కేటీఆర్‌ని ఉద్దేశిస్తూ అక్కినేని ఫ్యామిలీతో ముడిపెడితూ.. కొండా సురేఖ సమంత విడాకుల గురించి మాట్లాడిన విషయం తెలిసిందే. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను కింగ్ నాగార్జున తీవ్రంగా ఖండిస్తూ.. అబద్దాలుగా కొట్టిపారేశారు. తాజాగా సమంత కూడా ఇన్‌స్టా వేదికగా మంత్రికి సమాధానమిచ్చింది. దీనికితోడు సినీ పరిశ్రమకు చెందిన వారంతా నిలదీయడంతో కొండా సురేఖ నాలుక కరచుకున్నారు. బేషరతుగా క్షమాపణలు వేడుకున్నారు.

## కూల్చివేతలకు అధికారులు తాత్కాలిక బ్రేక్

### ఇళ్ళు ఖాళీ చేయక పోవడంతో నిర్ణయం



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌లో భాగంగా మూసీ పరివాహక ప్రాంతాల్లో ఆక్రమణల తొలగింపుకు బ్రేక్ పడింది. శంకర్ నగర్, మూసానగర్‌లో స్థానికులు ఇళ్ళు ఖాళీ చేయక పోవడంతో అధికారులు కూల్చివేతలను నిలిపివేశారు. ఈ కూల్చివేతలకు రెవెన్యూ అధికారులు తాత్కాలిక బ్రేక్ ఇచ్చారు. ఓల్డ్ మలక్‌పేట్, శంకర్‌నగర్‌లో 450 ఇళ్లను అధికారులు గుర్తించారు. ఇప్పటి వరకు 140 ఇళ్లు కూల్చివేసి బాధితులను చంచల్‌గూడలో ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లకు తరలించారు. ఖాళీ చేసిన ఇళ్లను ఇప్పటి వరకు అధికారులు కూల్చివేశారు. అయితే కొంతమంది బాధితులు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కేటాయించినప్పటికీ ఖాళీ చేయని పరిస్థితి. హైదరాబాద్ శివారులో డబుల్ బెడ్‌రూంలు కేటాయించారని.. ఒక్కో ఇంట్లో 16 మంది ఉన్న వారికి డబుల్ బెడ్ రూంలు ఏం సరిపోతాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారంతా ఇళ్లు ఖాళీ చేయని నేపథ్యంలో అధికారులు కూల్చివేతలకు కాస్త బ్రేక్ ఇచ్చారు. అయితే బాధితులకు డబుల్ బెడ్ రూమ్‌తో పాటు 25 వేల సహాయాన్ని ప్రభుత్వం అందజేస్తున్న విషయం తెలిసిందే. ఃూగా.. ఆపరేషన్ మూసీలో భాగంగా రెండు రోజుల క్రితమే మూసీపరివాహక ప్రాంతాల్లో ఇళ్లను కూల్చివేసే పనులను ప్రారంభించారు రెవెన్యూ అధికారులు. ఖీః- చీ అని రాసి, ఇళ్ళు ఖాళీ చేసిన వాటిని అధికారులు కూల్చివేస్తున్నారు. ఎలాంటి అవాంతరాలు జరుగకుండా భారీ బందోబస్తు నడుమ ఇళ్లను కూల్చివేశారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌ను వరదల నుంచి రక్షించేందుకు, ఆక్రమణకు గురైన మూసీ నది పరివాహక ప్రాంతాలను పునరుద్ధరించి, కాలుష్య కోరల నుంచి మూసీని కాపాడేందుకు ప్రభుత్వం మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టింది.అధికారులు ముందుగా మూసీ నది ఎఫ్‌టీఎల్ పరిధిని సర్వే చేశారు. అందులో దాదాపు 16 వేల నివాసాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నట్లు తేలింది. ఇందులో పేద, మధ్యతరగతి వారు నివసిస్తున్నారు. దీంతో ప్రభుత్వం.. మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌లో భాగంగా ఎఫ్‌టీఎల్ పరిధిలో నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న పేదలకు ఉచితంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించింది. అందుకోసం ఇప్పటికే జీఓ కూడా జారీ చేసింది. అయితే డబుల్ బెడ్రూమ్‌లు ఎవరికి ఇవ్వాలనే దానిపై తాజాగా రెవెన్యూ అధికారులు సర్వే చేసి.. గుర్తించి ఇళ్లపై ఖీః-చీ (ఖీతిల।సశి।ట ఇలీబిస।ప।) అని రాశారు. అయితే పలు ప్రాంతాల్లో మార్క్ సర్వే చేసిన అధికారులు స్థానికులు అడ్డుకున్నారు. అధికారులపై తిరగబడ్డారు. దీంతో పలు ప్రాంతాల్లో ఉద్రిక్త వాతావరణ నెలకొంది. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ పలువురు స్థానికులు ఆందోళనకు దిగారు. మూసీ రివర్ బెడ్‌లో ఉన్న ఇళ్లు, వాటి యాజమానుల వివరాలు నమోదు చేసేందుకు వచ్చిన అధికారులను పలు ప్రాంతాల్లో నివాసితులు అడ్డుకున్నారు. చివరకు పోలీసు బందో బస్తు నడుమ మార్క సర్వేను అధికారులు కొనసాగించారు.



## సిఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపిన పట్నం


**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి,ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తెలంగాణ శాసమండలి చీఫ్ విప్ గా నియమితులైన సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి గారు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి గారు , మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం సుధీర్ రెడ్డి గారు, మేడ్చల్ ఇంచార్జ్ వజ్రాష్ యాదవ్ గారు , ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి గారు , అంబర్ పేట్ నియోజకవర్గ ఇంచార్జ్ రోహిన్ రెడ్డి, గడ్డం రాజేందర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల తుది జాబితా విడుదల

### స్థానిక పోరుకు ఎన్నికల కమిషన్ సంసిద్ధత

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల తుది జాబితాను ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. రాష్ట్రంలోని 33 జిల్లాల పరిధిలో 12,867 పంచాయతీల్లో 1,67,33,584 మంది ఓటర్లున్నట్టు తెలిపింది. ఇందులో 82,04,518 పురుషులు, 85,28,573 మహిళలు, 493 ఇతరులు ఉన్నారని పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో పురుషుల కన్నా మహిళలే అత్యధికంగా ఉన్నట్టు ఈసీ గణాంకాలు చెబుతున్నాయి. ఇదిలా ఉండగా.. రాష్ట్ర ప్రభుత్వం వార్డులు, పంచాయతీల రిజర్వేషన్ అంశంపై నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నది.

ఎడిటోరియల్



# తిరుమల శ్రీవారు అభిషేక ప్రియుడు

తిరుమల శ్రీవారు అభిషేక ప్రియుడే కాదు అలంకార ప్రియుడు కూడా. బ్రహ్మోత్సవాల్లో నిత్యం అభిషేకాలు, నైవేద్యాలు, అలంకరణలు ప్రత్యేకతను కలిగి ఉంటాయి. కోట్లాది మంది భక్తుల ఇలవేల్పు శ్రీ వెంకటేశ్వరుని అలంకారం భక్తుల్ని మంత్ర ముగ్ధుల్ని చేస్తోంది. వజ్ర వైఢూర్యాలు బంగారు ఆభరణాలు ధరించి భక్తులకు దర్శనం ఇచ్చి అలంకార ప్రియుడి సేవలో అనునిత్యం తరిస్తున్న పూదండలది ప్రత్యేక స్థానం. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వస్వామి పుష్పాలంకార ప్రియుడుగా భక్తులను కనువిందు చేస్తాడు. శ్రీనివాసునికి చేసే అనేక సేవలలో పుష్పకైంకర్యం అత్యంత ప్రియమైనదిగా నిలిచింది. పవిత్రమైన కార్యమని తిరువాయ్ మొళి అనే ప్రాచీన తమిళ గ్రంథంలోనూ ఈ విషయం ఉంది. స్వామివారి ఆపాదమస్తకం వివిధ రకాల సుగంధ భరిత కుసుమాలతో అలంకరించే అర్చకులు ఎన్నో పుష్పహారాలను దేవదేవునికి సమర్పిస్తారు. శ్రీనివాసునికి చేసే అనేక సేవలలో పుష్పకైంకర్యం అత్యంత ప్రియమైనదిగా నిలిచింది. పవిత్రమైన కార్యమని తిరువాయ్ మొళి అనే ప్రాచీన తమిళ గ్రంథంలోనూ ఈ విషయం ఉంది. స్వామివారి ఆపాదమస్తకం వివిధ రకాల సుగంధ భరిత కుసుమాలతో అలంకరించే అర్చకులు ఎన్నో పుష్పహారాలను దేవదేవునికి సమర్పిస్తారు. శ్రీనివాసునికి చేసే అనేక సేవలలో పుష్పకైంకర్యం అత్యంత ప్రియమైనదిగా నిలిచింది. పవిత్రమైన కార్యమని తిరువాయ్ మొళి అనే ప్రాచీన తమిళ గ్రంథంలోనూ ఈ విషయం ఉంది. స్వామివారి ఆపాదమస్తకం వివిధ రకాల సుగంధ భరిత కుసుమాలతో అలంకరించే అర్చకులు ఎన్నో పుష్పహారాలను దేవదేవునికి సమర్పిస్తారు. కిరీటం మీద నుంచి రెండు భుజాలమీది వరకు అలంకరించే ఒకే ఒక దండను శిఖామణి. ఇది ఎనిమిది మూరల దండ. శ్రీవారి భుజాల నుండి ఇరువైపులా పాదాల వరకు వేలాడుతూ ఉండే సాల గ్రామాల మాలలకు ఆనుకొని వేలాడదీస్తూ అలంకరింపబడే పొడవైన పూలమాలలు. ఇవి రెండుమాలలు కాగా ఒక్కొక్కటి సుమారు 4 మూరలు ఉంటాయి. శ్రీవారి భుజాల నుండి ఇరువైపులా పాదాల వరకు వేలాడుతూ ఉండే సాల గ్రామాల మాలలకు ఆనుకొని వేలాడదీస్తూ అలంకరింపబడే పొడవైన పూలమాలలు. ఇవి రెండుమాలలు కాగా ఒక్కొక్కటి సుమారు 4 మూరలు ఉంటాయి. శ్రీవారి మెడలో రెండు పొరలుగా రెండు భజాలపై అలంకరింపబడే దండ కంఠసరి. ఇది ఒకటి మూడున్నర మూరలు ఉంటోంది. శ్రీవారి వక్షఃస్థలంలో ఉన్న శ్రీదేవి భూదేవీ లకు అలంకరించే రెండు పూలదండల్లో ఒక్కొక్కటి ఒకటిన్నర మూర ఉంటుంది. శ్రీవారి వక్షఃస్థలంలో ఉన్న శ్రీదేవి భూదేవీ లకు అలంకరించే రెండు పూలదండల్లో ఒక్కొక్కటి ఒకటిన్నర మూర ఉంటుంది. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బొడ్డున వున్న నందక ఖడ్గానికి అలంకరించే దండ ఇది. ఈ పూదండ రెండు మూరలుగా ఉంటుంది. రెండు మోచేతుల కింద, నడుము నుండి మోకాళ్ళపై హారాలుగా, మోకాళ్ళ నుండి పాదాల వరకు వ్రేలాడదీసే మూడు దండలే తావళములు. ఇందులో ఒకటి మూడు మూరలు, మరొకటి మూడున్నర మూరలు, ఇంకొకటి నాలుగు మూరలు ఉంటుంది. శ్రీవారి పాదాలపై చుట్టూ అలంకరించే రెండు దండలే తిరువడి దండలు. ఒక్కొక్కటి ఒక్క మూర ఉండగా ప్రతి గురువారం జరిగే పూలంగి సేవ లో మాత్రమే స్వామివారి మూలమూర్తి కి ఆభరణాలన్నీ తీసివేసి ఈ మాలలతో పాటు నిలువెల్ల స్వామి వారిని విశేషంగా పూలమాలలతో అలంకరిస్తారు. ఇవిగాక శ్రీవారి ఆనంద నిలయంలోని వివిధ ఉత్సవమూర్తులకు కూడా ఎన్నో పూలమాలలు టిటిడి సిద్ధం చేస్తుండగా అర్చక స్వాములు అలంకరిస్తారు. ఉత్సవమూర్తులకు నిత్యమూ అలంకరించే పూలదండల్లో భోగ శ్రీనివాసమూర్తికి ఒక దండ, కొలువు శ్రీనివాసమూర్తికి ఒక దండ, శ్రీదేవి భూదేవి సహిత మలయ్యప్పస్వామికి మూడు దండలు అర్చకులు అలంకరిస్తారు. ఇక బంగారువాకిలి ద్వారపాలకులకు రెండు దండలు, గురడాళ్వారు కు ఒక దండ. వరదరాజస్వామి మరొక దండ, వకుళమాలిక ఒక దండ, భగవద్రామానుజులుమూలమూర్తి, ఉత్సవమూర్తికి రెండు దండలు. యోగనరసింహస్వామికి ఒక దండ. విష్వక్సేనులవారికి ఒక దండ. పోటు తాయారుకు ఒక దండ, బేడి ఆంజనేయస్వామికి మరో పూల దండ, శ్రీ వరాహస్వామి ఆలయానికి మూడు దండలను టిటిడి సమకూర్చుతోంది. ఇక కోనేటిగట్టు ఆంజనేయస్వామికి ప్రతి ఆదివారం మాత్రమే పూల దండ అలంకరిస్తోంది టిటిడి. ఇంకా శ్రీవారి నిత్యకల్యాణోత్సవం, వసంతోత్సవం, ఊరేగింపులు, ఉత్సవాలకు గాను ప్రత్యేకంగా పూలమాలలు కూడ ఈ పూల అరలో కూర్చ బడుతున్న అర్చకులు వెంకన్నను అలంకార ప్రియుడిగా భక్తులకు దర్శనం కల్పిస్తున్నారు. మాలలకు గానూ తిరుమల క్షేత్రంలో తులసి, చామంతులు, గన్నేరులు, సన్న జాజులు, మొల్లలు, మొగిలి, కమలం, కలువ, రోజాలు, గులాబీలు, సంపెంగలు, సుగంధాలు, మామిడాకులు, తమలపాకులు, పచ్చి పసుపు చెట్లు, కనకాంబరం, మరువం, మాచీ పత్రం, దవనం, బిలువం ఇలా రంగురంగులతో సుగంధ పరిమళాలును వెదజల్లే ఎన్నో పుష్ప జాతులను, పత్రాలను శ్రీవారి పుష్ప కైంకర్యంలో వినియోగిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం రెండు పూటలా శ్రీవారికి జరిగే పుష్ప కైంకర్యం తోమాల సేవకు గాను పుష్ప అర నుండి సిద్ధం చేయబడిన పూల మాలలను, జియ్యంగార్లు తలపై పెట్టుకొని బాజా భజంత్రీలతో ఛత్ర చామర మర్యాదలతో వేదమంత్రోచ్ఛారణలతో ఊరేగింపుగా బయలుదేరి ధ్వజస్థంభానికి ప్రదక్షిణంగా వచ్చి విమాన ప్రదక్షిణం చేస్తూ శ్రీవారి సన్నిధిలో సమర్పించడం జరుగుతుంది. ఇలా తిరుమల క్షేత్రంలో శ్రీవారికి నిత్యం సమర్పించే పూలదండలు వెదజల్లే సువాసనలు, అలంకరణలు భక్తుల్ని మైమరిపిస్తున్నాయి.

**అంతర్జాతీయ నగరంగా పేరుగాంచిన హైదరాబాద్ ప్రభ మసక బారుతోంది. ఉన్ననగరంలో కనీస వసతులు, మంచినీటి సమస్య తీరడం లేదు. హైదరాబాద్ నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతామన్న పాలకుల హామీలు నెరవేరడంలేదు. ప్రధానంగా డ్రైనేజీ, ట్రాఫిక్ సమస్యలు ఎక్కడికక్కడే నిలదీస్తున్నాయి.**



# మహానగరంలో మాయగాళ్లు!

నగరం చారిత్రకంగా ఎంతో భాసిల్లింది. ఇక్కడ తరతమ భేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలు జీవిస్తున్నారు. ఎక్కడెక్కడి నుంచో వచ్చి ఇక్కడే స్థిరపడ్డారు. హైదరాబాద్‌కు ప్రపంచ వ్యాప్తంగానే ఓ బ్రాండ్ ఇమేజ్ ఉంది. హైదరాబాద్‌కు మరింత శోభ తెస్తామని, సమస్యలు లేకుండా చేస్తామని గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేపదే ప్రకటించినా అడుగు పడలేదు. ఇష్టం వచ్చినట్లుగా లేఔట్లు వేసి, చెరువులను కబ్జాచేసిన పాపానికి ఫలితం అనుబస్తున్నాం. గతంలోనే సిఎం కెసిఆర్ కఠిన నిర్ణయం మేరకు ఆక్రమణల తొలగించి,నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్ది వుంటే ప్రజలు జేజేలు పలికేవారు. ప్రజలు ట్రాఫిక్ కష్టాలు పడుతున్నా పట్టించుకున్న పాపాన పోలేదు. నగరంలో అడ్డదిడ్డంగా కట్టడాలకు, ఆక్రమణలకు, నాలాలను ఆక్రమణలకు బాధ్యులైన గత అధికారులు, బిల్డర్లు, రియల్టర్లపై చర్యలు తీసుకుంటే కొంత భయం ఉండేది. ఇష్టారాజ్యంగా కట్టడాలు వెలిసినా పట్టించుకోలేదు. కెసిఆర్ పగ్గాలుచేపట్టిన తొలినాళ్లలో అయ్యప్ప సొసైటీలో కూల్చివేతలు, ఎన్ కన్వెన్షన్ ఆక్రమణలపై సిఎం కెసిఆర్ ఘాటుగా స్పందించి నగరాన్ని నవీకరిస్తామన్న హామీలు గుప్పించారు. కనీసం ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కూడా సక్రమంగా సాగలేదు. పదేళ్లలో నగరాభివృద్ధి విషయంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి చిత్తశుద్ధిని ప్రకటించలేదు. చెత్త ఎత్తిపోతలకు డబ్బులు పంచి అదే స్వచ్ఛభారత్ అన్న చందంగా ప్రచారం చేసుకుంది. మున్సిపల్ శాఖ మంత్రిగా కెటిఆర్ బాధ్యతలు నిర్వహించినా నగర సుందరీకరణ, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం దక్కలేదు. చల్తీకా నామ్ గాడీ అన్నచందంగా హైదరాబాద్ సమస్యలను మోస్తూ ముందుకు సాగుతున్నది. ఇక్కడి ప్రజలు కూడా కష్టాలకు అలవాటు పడ్డారు. జిహెచ్ఎంసిలో వందసీట్లు గెల్చుకున్నామని జబ్బలు చరిచిన బిఆర్ఎస్ పార్టీ వారు ఏం చేశారని వెనక్కి తిరిగి చూస్తే ఏమీ లేదని కళ్లకు కనిపిస్తుంది. కేవలం ఓట్లు..సీట్లు తప్ప నగర అభివృద్ధి ప్రణాళిక అన్నది లేకుండా పోయింది. అయితే రియల్టర్ల పాపానికి ప్రజలు బలవుతున్నారు. ఎప్పుడు వర్షాలు పడ్డా భారీ వర్షాల దెబ్బకుచెన్నై, ముంబయి, ఢిల్లీ వంటి మహా నగరాలు కుదేలయ్యాయని మాత్రమే విన్నాం. నాలుగేళ్ల క్రితం కురిసిన భారీ వర్షాలకు వర్ష నీటి ప్రవాహాలకు నాలాలెన్నో పొంగాయి. అవన్నీ అక్రమ నిర్మాణాల బారిన పడడంతో రాజధాని నీటమునగడానికి కారణభూతమైంది. అందుకే హైదరాబాద్‌లో గుర్తించిన అక్రమ కట్టడాలను కూల్చివేయడం, నాలాల ఆక్రమణలను తొలగించడం కోసం నాటి సిఎం కెసిఆర్ గతంలో ఆర్భాట ప్రకటనలు చేసినా... అవి అక్కడితోనే ఆగిపోయాయి. తీసుకున్న నిర్ణయాలు పక్కాగా అమలు కావడానికి చిత్తశుద్ధి ప్రకటించలేదు. హైదరాబాద్‌ను ఓ రకంగా గూండాలు ఆక్రమించుకుని తమ రియల్ వ్యాపారంతో సర్వనాశనం చేశారు. ఇక్కడి భూములను ఆక్రమించుకుని అడ్డదిడ్డంగా ఇళ్లు కట్టి సొమ్ము చేసుకున్నారు. హైటెక్ సిటీ ఎంత డొల్లగా నిర్మితమయ్యిందో డ్రైనేజీ వ్యవస్థను చూస్తే అర్థం అవుతుంది. రాజకీయ నాయకుల ఆక్రమణల వల్లనే ఇవాళ నగరం అస్తవ్యస్తంగా తయారయ్యింది. ఇంకా అక్రమ కట్టడాలు, చెరువుల ఆక్రమణలు కనిపిస్తున్నా కఠిన చర్యలకు ఉపక్రమించిన దాఖలాలు లేవు. అడపాదడపా కొన్నిచోట్ల ఆక్రమణ కూల్చివేత తప్ప చేసిందేమీ లేదు.

ఇంకా అక్కడక్కడా చెరువులను ఆక్రమిస్తూనే ఉన్నారు. గతంలో బండారి లే అవుట్‌లో వర్షాలకు ప్రజలు ఎంతగా ఇబ్బందులు పడ్డారో గమనించాం. తాజాగా మూసీ సుందరకీరణ కావచ్చు...ఆక్రమణల కూల్చివేతలు కావచ్చు కాంగ్రెస్ ప్రభుత్వం కఠినంగానే వ్యవహరిస్తోంది. అయితే ఇది సామాన్యులకు పెద్ద దెబ్బగా మారింది. ఏళ్ల నుంచి మూసీ పరివాహకంలో వీరంతా సెటిల్ అయ్యారు. మరోమారు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలకు పూనుకుంటారని భావించినా చిత్తశుద్ధి కానరాలేదు. అంతెందుకు నటుడు నాగార్జు ఎన్ కన్వెన్షన్ విషయంలో ఏం జరిగింది.? ఎందుకు ఆ విషయాన్ని దాచేశారు. ఆక్రమణలను ఎందుకు తొలగించలేదు. ఈ ఒక్క విషయం చాలు.. నేతల కక్కుర్తి ఏరకంగా ఉందో చెప్పడానికి.. కఠినంగా వ్యవహరించి ఉంటే పాలకుల పట్ల ప్రజల్లో నమ్మకం పెరిగేది. కిర్లోస్కర్ కమిటీ నివేదిక ప్రకారం 390 కి.మీ. నాలాలుంటే, మూసీకి దారితీసే 170 నాలాలపై నూరు శాతం అక్రమ నిర్మాణాలున్నాయని ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా చెప్పారు. వాటన్నింటినీ తొలగిస్తామన్న కేసీఆర్, ఇక ముందూ అక్రమ నిర్మాణాల్ని ఉపేక్షించేది లేదన్నారు. కానీ తొమ్మిదనరేళ్లలో అలాంటి పని చేయలేక పోయారు. అందుకే ఇప్పుడు కాంగ్రెస్ చేస్తానంటే విమర్శలకు దిగుతున్నారు. రాజధానిలో 165 చెరువులు అసలు కనిపించడమే లేదని రెవిన్యూ అధికారుల రికార్డులు చెబుతున్నాయి. అడ్డగోలుగా నిబంధనలు ఉల్లంఘించిన మహానగర పాలక సంస్థ అధికారులు బిల్డర్లతో లాలూచీపడి అక్రమ నిర్మాణాలకు కారణభూతులయ్యారు. అనుమతులు ఇచ్చిన అధికారుల్ని, సంపాదించిన బిల్డర్లను వదిలేసి, జీవితకాల కష్టార్జితాన్ని ధారపోసి ఇళ్లు కొనుక్కొన్న వారిని రోడ్డున పడేస్తున్నారు. ఇకపోతే మిషన్ కాకతీయ గురించి గొప్పలు చెప్పుకుంటున్న వారు నగరంలో,శివార్లలో కనీసం ఒక్క చెరువును అయినా ఎందుకు బాగు చేయలేదు. అక్రమ కట్టడాల తొలగింపులో పేదలు, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా రెండు పడక గదుల ఇళ్లను కట్టిస్తామన్న సర్కారు, ముందువారికి ఆవాసాలు చూపించాకే వాళ్లను ఖాళీ చేయించాలి. అసాధారణ వర్షాలు వచ్చినప్పుడు సమస్యలు చుట్టుముడుతున్నాయి. ఎక్కడైతే నాలాలను అక్రమంగా ఆక్రమంచు కున్నారో అక్కడే నీట మునుగుతున్నాయి. హైదరాబాద్‌లో ఈ దుస్థితికి గత ప్రభుత్వాలే కారణం. దీనిని చక్కదిద్దేందుకు చిత్తశుద్ధితో ముందుకు సాగాలి. నిర్వాసితులకు ముందుగా పక్కాగా ఇళ్లు, నష్టపరిహారం చెల్లించాలి. అప్పుడే కాంగ్రెస్ చిత్తశుద్ధిని ప్రజలు నమ్ముతారు.

ఉమ్మడి పాలమూరు జిల్లాలో శరన్నవరాత్రివేడుకలు ప్రారంభం అయ్యాయి. ఆలయాల్లో శైవ సంప్రదాయంలో దుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు, వైష్ణవ సంప్రదాయంలో శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఇదే మాసంలో నిర్వహిస్తారు. కొత్తగా పెళ్లయిన ఆడబిడ్డలు పుట్టింటికి చేరుకుంటారు. ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ పండగ నిర్వహిస్తారు. రకరకాల పిండివంటలు చేసుకుంటారు. ఊరూరా నెలకొల్పే దుర్గామాత విగ్రహాల వద్ద కోలాటాలు, బతుకమ్మ ఆటలతో సాంస్కృతిక శోభ ఉట్టిపడనుంది. పాండవులు జమ్మిచెట్టు మీద దాచిన ఆయుధాలను తీసుకుని యుద్ధం చేసి శత్రువులను ఓడించిన వృత్తాంతాన్ని గుర్తుచేసుకుంటూ దసరా రోజు సాయంత్రం వేళ ప్రజలు జమ్మిచెట్టుకు పూజలు చేస్తారు. అనంతరం శమీపత్రాలను తల్లిదండ్రులు, పెద్దలకు సమర్పించి వారి ఆశీర్వాదం తీసుకుంటారు. పలు చోట్ల రావణ దహనం కార్యక్రమం చేపడతారు.ఐదో శక్తిపీఠం అలంపూర్ జోగులాంబ అమ్మవారి దేవాలయం విద్యుత్తు దీపాల అలంకరణలో మిరుమిట్లు గొలుపుతోంది. రాష్ట్రంలోని ఏకైక హంసవాహనంలో ఆసీనులను చేసి తుంగభద్ర నదిలో తెప్పోత్సవాన్ని కనుల పండువగా నిర్వహిస్తారు. గద్వాల సమీప జమ్మిచేడులో వెలసిన జములమ్మ ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. ప్రతివారం మంగళ, శుక్రవారాల్లో 10వేల వరకు భక్తులు దర్శించుకుంటారు. కలశస్థాపనతో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభిస్తారు. రోజూ ఉదయం 8 గంటలకు విశేష ఫలపంచామృతాభిషేకం, అలంకరణ పూజలుంటాయి. తొమ్మిది రోజుల్లో మహాలక్ష్మీదేవి, గజలక్ష్మి, అన్నపూర్ణదేవి, శాకాంబరిదేవి, పార్వతి, ధనలక్ష్మి సరస్వతీమాత, దుర్గాదేవి, మహిషాసురమర్ధినిగా దర్శనమిస్తారు. చివరిరోజు జములమ్మ నిజరూపంలో దర్శనమిస్తారు. సాయంత్రం 5.30 గంటలకు కోనేరులో తెప్పోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తారు. ఈ వేడుకలో సుమారు 15 వేలమంది వరకు భక్తులు పాల్గొంటారని ఆలయం ఈవో పురేందర్ తెలిపారు. మహబూబ్‌నగర్‌లోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో శరన్నవరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహిస్తారు. దేవాలయాన్ని సుందరంగా అలంకరించారు. రోజూ

# పాలమూరు జిల్లాలో శరన్నవరాత్రివేడుకలు

## జోగులాంబ ఆలయంలో ఉత్సవాలకు శ్రీకారం


## అమ్మవారి దర్శనం కోసం భారీగా తరలివచ్చిన భక్తులు



శక్తిపీఠమైన అలంపూర్ శ్రీజోగులాంబ, బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయంలో దేవీ శరన్నవరాత్రులు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. భారీగా తరలివచ్చే భక్తుల కోసం ఏర్పాట్లు చేశారు. ఆలయ పరిసరాలను విద్యుద్దీపాలతో అలంకరించటంతో ప్రత్యేక శోభ సంతరించుకుంది. నవరాత్రుల్లో అమ్మవారు శైలపుత్రి, బ్రహ్మచారిణి, చంద్రఘంటాదేవి, కూష్మాండదేవి, స్కందమాత, కాత్యాయని, కాళరాత్రి, మహాగౌరి, సిద్ధిదాత్రిగా ప్రత్యేక దర్శనమిస్తారు. రోజూ త్రిశతి, ఖడ్గమాల అర్చనలు నిర్వహిస్తారు. ప్రత్యేకంగా కుమారి, సువాసిని పూజ నిర్వహిస్తారు. సహస్ర నామార్చన, నవవర్ణ అర్చన, తర్వాత చండీహోమం ఉంటాయి. 9న ఉదయం 10 గంటలకు మూలానక్షత్ర శుభ సమయమున జోగులాంబ అమ్మవారు, బాల బ్రహ్మేశ్వరస్వామి వారి కల్యాణం, సాయంత్రం 4 గంటలకు సింహవాహన సేవ, 10న దుర్గాష్టమి సందర్భంగా ఉదయం 10 గంటలకు రథోత్సవం, 11న మహర్నవమి పురస్కరించుకుని కాళరాత్రి పూజ నిర్వహిస్తారు. 12న విజయదశమి రోజు ఉదయం 8 గంటలకు మహాపూర్ణాహుతి, సాయంత్రం 4 గంటలకు శమీపూజ, 6.30 గంటలకు నదీహారతులు, జోగులాంబ అమ్మవారు, శ్రీబాలబ్రహ్మేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలను తెల్లవారుజామున 4 గంటల నుంచి మూలవిరాట్టుకు అభిషేకాలతో పూజలు ప్రారంభిస్తారు. అలంకరణ, కుంకుమార్చన మహానివేదన తర్వాత భక్తుల దర్శనాలు ప్రారంభమవుతాయి. అమ్మవారిని 3న బాలత్రిపుర సుందరి, 4న లక్ష్మీదేవి, 5న గాయత్రీదేవి, 6న వనదుర్గాదేవి, 7న అన్నపూర్ణాదేవి, 8న శాకాంబరిదేవి, 9న సరస్వతీ దేవిగా అలంకరిస్తారు. 10న కాళికాదేవిగా నిమ్మకాయలు, గుమ్మడికాయలతో అలంకరణ చేసి కుంభం పోస్తారు. 11న దుర్గాదేవి 12న రేణుకాఎల్లమ్మగా అలంకరించి ఆలయ వద్ద ఉన్న జమ్మిచెట్టుకు పూజ చేస్తారు. స్థానిక అంబాభవానీ, కాళికాదేవి, మహబూబ్‌నగర్, జడ్చర్లలోని వాసవీమాత ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. నవాబుపేట మండలం కాకర్లపాడు పరిధి అటవీ ప్రాంతంలో వెలసిన ఫతేపూర్ మైసమ్మ దేవత భక్తుల ఇలవేల్పుగా పూజలందుకుంటున్నారు. ప్రతి ఆది, మంగళవారాల్లో వేలాది భక్తులు దర్శించుకుంటారు. శరన్నవరాత్రుల్లో కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి కూడా భక్తులు వస్తారని ఆలయ అధికారి మదనేశ్వర్‌రెడ్డి తెలిపారు. నవరాత్రులను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. మొదటిరోజు గణపతిపూజ, అఖండ దీపారాధన, ధ్వజారోహణం, చక్రపూజ కైంకర్యాలతో అమ్మవారిని పూజిస్తారు. నవరాత్రుల్లో మూలవిరాట్టుకు రోజుకో అలంకరణ చేసి ఆరాధించనున్నట్లు ప్రధాన అర్చకుడు శ్రీకాంత్‌శర్మ తెలిపారు. మన్యంకొండ శ్రీవేంకటేశ్వరస్వామి, చిన్నచింతకుంట మండలంలోని కురుమూర్తిస్వామి, బీచుపల్లి ఆంజనేయస్వామి, మద్దిమడుగులోని ఆంజనేయస్వామి, పాలెం, కోస్గిలోని వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో వైష్ణవ సంప్రదాయం ప్రకారం వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తారు.

# ఫిబ్రవరి 16 నుంచి మేడారం మహాజాతర

హైడ్రాపై కేటీఆర్, హరీష్ రావు దొంగ నాటకాలు..!
బిఆర్ఎస్ అడ్డుకునేందుకు అదే అసలైన కారణం..!
షాద్ నగర్ మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేతల సంచలన వ్యాఖ్యలు




**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, షాద్ నగర్:** గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్ నగరంలో విచ్చలవిడిగా చెరువులు, కుంటలు, నాలాలపై అక్రమ అనుమతులు అమాయకులకు ఇప్పించి వారి వద్ద డబ్బులు దండుకున్నారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ నిర్మాణాలను సాగునీటి రంగ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రణాళిక ప్రకారం కూల్చివేస్తుంటే బీఆర్ఎస్ గగ్గోలు పెడుతుందని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ పీ. రఘు, పిసిసి సభ్యులు మొహమ్మద్ అలీఖాన్ బాబర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగ్రాతి బాలరాజు గౌడ్, కాంగ్రెస్ మైనార్టీ సీనియర్ నేత మహమ్మద్ ఇబ్రహీం, కౌన్సిలర్ సర్వర్ పాషా, సీనియర్ నేత చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ నేత సయ్యద్ ఖదీర్ తదితరులు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రఘు మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంతోపాటు భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని సాగునీటి రంగాల పరిరక్షణకు కృషి చేస్తున్న ప్రభుత్వంపై విద్వేషాలు సృష్టించేందుకు టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు తదితర ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో బీఆర్ఎస్ నాయకులు దోచుకుని దాచుకునేందుకు కేసీఆర్ ప్రభుత్వం అక్రమ నిర్మాణాల కోసం లైసెన్స్ ఇచ్చిందని విమర్శించారు. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 28 వేల చెరువుకుంట నాళాలు కబ్జాకు గురయ్యాయని కెసిఆర్ ఆయన కుమారుడు అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ మీడియా ముందు చెప్పారని అన్నారు. వాళ్లు చేస్తే సంసారం ఇతరులు చేస్తే వ్యభిచారం అన్న రీతిలో బీఆర్ఎస్ దొంగ నాటకాలు ప్రజలకు అర్థమయ్యాయని అన్నారు. కేటీఆర్ హరీష్ రావు హైదరాబాద్కులను పరామర్శించేందుకు వస్తున్న తరుణంలో ముందుగానే కొంతమంది బాధితులను సిద్ధం చేసి వారి ద్వారా ప్రభుత్వం పై విమర్శలు చేసి వాటిని సోషల్ మీడియాలో హైరానా పడే విధంగా ప్రచారం చేస్తున్నారని అన్నారు. టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అమాయకుల వద్ద అనుమతుల పేరుతో అడ్డంగా దోచుకుని అధికారులపై ఒత్తిడి తెచ్చి లక్షల రూపాయల దండుకున్నారని ఇప్పుడు వారిని కాపాడుకునేందుకే హైడ్రా పనులను అడ్డుకునేందుకు కొత్త అవతారం ఎత్తారని విమర్శించారు.

**చెరువులు కుంటలు నిర్దాక్షణ్యంగా కూల్చేయండి అన్నది కేసీఆర్, కేటీఆర్**

28 వేల అక్రమ నిర్మాణాలు ఉన్నాయని, చెరువులు కుంటలు నాలాలపై అక్రమంగా వెలిసిన నిర్మాణాలను నిర్దాక్షణ్యంగా కూల్చేయండి అన్నది కేసీఆర్, కేటీఆరే అంటూ వారు స్వయంగా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్న వీడియోను కాంగ్రెస్ పార్టీ మీడియా సమావేశంలో ఆవిష్కరించింది. ఆనాడు ప్రభుత్వంలో ఉండి అక్రమ నిర్మాణాలపై కేసీఆర్ కేటీఆర్ బెదిరించి వారి నుండి డబ్బులు దండుకునే విధంగా ఓ ప్రణాళిక రచించి అధికారులపై ఒత్తిడి తెచ్చి అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి అక్రమ నిర్మాణాలను కొట్టేస్తుంటే ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులు మొసలి కన్నీరు కారుస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.

**విద్వేషాలు రెచ్చగొట్టి హింసను ప్రోత్సహిస్తున్నారు**

హైడ్రా చేసే మంచి పనులను చూసి ఓర్వలేక ప్రభుత్వంపై బాధితులను కావాలనే రెచ్చగొట్టే విధంగా ఓ కుట్రపన్ని ముందుగానే వారితో సంభాషించిన ఆడియోలు కూడా సోషల్ మీడియాలో వెలుగుచూస్తున్నాయని కాంగ్రెస్ నేతలు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, గంగ్రాతి బాలరాజు గౌడ్ విమర్శించారు. మూసినది ప్రక్షాళన హైడ్రా వేర్వేరు అంశాలని వివరించారు. మూసినదిని ప్రక్షాళన చేస్తామని ముందుగానే నిధులు నొక్కేశారని వారు ఆరోపించారు. హైడ్రాకు మూసినదికి లింకు పెట్టి అర్థం లేని ఆరోపణలు చేస్తున్న కేటీఆర్ డ్రామాలు త్వరలోనే బయటపడతాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ఓరవలేక మహిళలను సైతం టార్గెట్ చేసి నీచంగా మాట్లాడుతున్న సంస్కృతి కేటీఆర్ దని వారు అన్నారు. ఇక బిజెపి విషయానికి వస్తే వరదల్లో నష్టపోయిన భాగ్యనగర ప్రజలకు టీవీలు పోతే టీవీలు ఇస్తాం ఫ్రిజ్జులు ఇస్తాం వాహనాలు ఇస్తామని అనవసర ప్రకటనలు చేసి ఇప్పుడు ఏమి ఇచ్చారు చెప్పాలని ప్రశ్నించారు. హైడ్రా పై కిషన్ రెడ్డి ఒకలా మాట్లాడుతుంటే ఎంపీ రఘునందన్ రావు మరలా మాట్లాడుతున్నారని ఈ వ్యత్యాసాలు ఎందుకని వారు ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్ సర్వర్ పాషా మహమ్మద్ ఇబ్రహీం చంద్రశేఖర్ సయ్యద్ ఖదీర్ లింగారెడ్డిగూడెం అశోక్ మానాపాటి ప్రదీప్ మెహబూబ్ తదితరులు పాల్గొన్నారు.



## ధాత్రి కాలనీలో శ్రమదానంతో స్వచ్ఛ్ హి సేవా కార్యక్రమం

గండిపేట్, (క్రైమ్ మిర్రర్) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 18 వ వార్డులో ఉన్న ధాత్రి హుడా లే అవుట్ కాలనీలో గాంధీ జయంతిని పురస్కరించుకొని ప్రధానమంత్రి ఇచ్చిన స్వచ్ఛ్ హి సేవా పిలుపునందుకొని కాలనీ వాసులందరూ రోడ్లను శుభ్రం చేశారు. కాలనీలోని ఖాళీ నివేశన స్థలాల్లో పెరిగిపోయి పాములకు, దోమలకు ఇతర క్రిమికీటకాలకు నెలవుగా మారిన మొక్కలను, పొదలను తొలగించారు. కాలనీ వాసులు స్వచ్ఛందంగా పాల్గొని స్వచ్ఛ్ భారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు సర్వత్రా అందరూ మెచ్చుకున్నారు.



## ఘనంగా మొదటి రోజు మార్కండేయనగర్‌లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

**గండిపేట్(క్రైం మిర్రర్):** భక్తిశ్రద్ధలతో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా ప్రారంభమైయ్యాయి. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ మార్కండేయనగర్ కాలనీలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వేడుకగా నిర్వహిస్తున్నారు. నిర్వహకులు వివిధ రకాల పూలు, విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భారీ ఏర్పాట్లు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు మొదటి రోజు భక్తిశ్రద్ధలతో పూజలు జరిగాయి. హోమం, కుంకుమార్చనలు తదితర పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకోని తమ మొక్కులు చెల్లించుకున్నారు.

## నేడు గాయత్రీ మాత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు

**గండిపేట్(క్రైం మిర్రర్):** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలోని గాయత్రీ మాత ఆలయంలో మహత్తర విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రోమాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు గాయత్రీ మాత ఆలయ కమిటి అధ్యక్షులు బి.ఉపేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం ఒంటి గంటకు గాయత్రీ మాత ఆశీస్సులను పొందేందుకు భక్తులకు అందుబాటులో ఉంటుందన్నారు. హింధూ పురాణాలలో గాయత్రీ మాత విశ్వజ్ఞానం, పవిత్రత, సత్యం ప్రతీకగా పూజించబడుతుందని అన్నారు. విగ్రహ ప్రతిష్టా అంటే దేవత విగ్రహాన్ని ఆలయంలో ప్రతిష్టించడం, ఆ దైవాన్నికి పూజలు నిర్వహించడం జుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి శాంతి, శ్రేయస్సు, సకల మాంగల్యాలు సిద్ధిస్తాయని అన్నారు. కార్యక్రమం ముగిసిన తరువాత అన్నప్రసాద ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.



## బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో త్రిశక్తులు



**క్రైమ్ మిర్రర్, వలిగొండ:-** వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ విద్యాపురంలో గల శ్రీ హరి త్రిశక్తి క్షేత్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మొదటి రోజైన గురువారం త్రిశక్తులు బాలా త్రిపుర సుందరిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా త్రిశక్తి క్షేత్రంలోని మహాకాళి, మహాలక్ష్మి, మహాసరస్వతి అమ్మవార్లకు గులాబీ రంగు వస్త్రాలతో అలంకరించి, ప్రత్యేక అభిషేకాలు, నైవేద్యాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో వేద సంస్కృతి పరిషత్ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## రైతులకు కేంద్రం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### కోవ్వొత్తులతో అమరులకు రైతుసంఘం నివాళ్లు



**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** కేంద్రం తెచ్చిన రైతు వ్యతిరేక, నల్లచట్టాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో లకిమ్ పూర్ ఘటనలో అమరులైన రైతులకు రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం రాత్రి కోవొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పోరాట సమయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలన్నారు. అమరులైన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని అన్నారు. ఆ చట్టాలను పుర్తిగా రద్దు చేయాలన్నారు. హామీలు అమలు అయ్యేంత వరకు రైతు ఉద్యమాలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, సత్యనారాయణరావు, గోవింద్ రెడ్డి,కోటిరెడ్డి, రామకృష్ణ, రాజేష్, లింగా నాయక్, బాషా పాల్గొన్నారు.

## గణేష్ నగర్ బంగారు మైసమ్మ దేవాలయంలో దుర్గామాత పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్.






**గండిపేట్(క్రైం మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో దేవీ శరన్నావరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమైయ్యాయి. గణేష్‌నగర్‌లోని బంగారు మైసమ్మ దేవాలయంలో అమ్మవారిని బాలా త్రిపుర సుందరీదేవి అలంకరణలో భక్తులకు దర్శనం కల్పింఆచరు. ఈ పూజల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరికి దుర్గమ్మ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుతూ దసరా నవరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

## పుప్పాలగూడలో దుర్గామాతకు పూజల

**గండిపేట్(క్రైం మిర్రర్):** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు మొదటి రోజు కన్నుల పండుగా జరిగాయి. పుప్పాలగూడలో దుర్గా మాత నవరాత్రి ఉత్సవాల్లో మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా నిర్వహకులు భారీ ఏర్పాట్లు చేశారు. ఈ పూజల్లో కౌన్సిలర్లు పురుషోత్తం, లక్ష్మినారాయణ, కోఆప్షన్ సభ్యులు అహ్మద్ షా ఖాన్, నాయకులు కసూతరి యాదయ్య, మల్లేష్, కిరణ్‌కుమార్, శ్రీశైలం, వినోద్, ముత్యాలు, నర్సింహ్మా, దేవదాసు, సత్యనారాయణ, లక్ష్మణ్, ప్రభాకర్, దేవేందర్, అఖిల్, శ్రావణ్, పవన్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా ప్రారంభమైన దేవి నవరాత్రి ఉత్సవాలు...

## మొదటిరోజు బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో దర్శనం ఇచ్చిన అమ్మవారు...





**క్రైమ్ మిర్రర్ ,పాలకీడు :** పాలకీడు మండలం మూసి ఒడ్డు సింగారం గ్రామంలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా బుధవారం ప్రారంభించారు. నవరాత్రులలో మొదటి రోజు అమ్మవారు శ్రీ రజత కవచలం కృత బాల త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పండితులు ఫణి కుమార్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గణేష్ యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం దేవి శరన్నావోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు . ఈ కార్యక్రమం లో గణేష్ యూత్ సభ్యులు,గ్రామస్తులు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...



# మైనర్ రేప్ కేసులో నిర్లక్ష్యం...!!

## వికారాబాద్ సీఐ నాగరాజు సస్పెండ్...!!

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ లో సీఐగా పనిచేస్తున్న ఏ.నాగరాజు జోగిపేట్ ఇన్స్ పెక్టర్ గా పనిచేస్తున్న సమయంలో ఓ మైనర్ రేప్ కేసులో దర్యాప్తును నిర్లక్ష్యం చేశారు. అవకతవకలకు పాల్పడినట్లు తేలడంతో ఇన్స్ పెక్టర్ ను సస్పెండ్ చేసినట్లు ఐజీ వి. సత్యనారాయణ తెలిపారు.

# జిల్లా పోలీసుల బదిలీలు...సస్పెండ్...!!

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** మల్టీ జోన్ - 2 ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వి.సత్యనారాయణ ఆదేశాల మేరకు జిల్లాలో పోలీస్ అధికారుల బదిలీలు జరిగాయి.ఇందులో భాగంగా తాండూర్ టౌన్ ఇన్స్పెక్టర్ సంతోష్, కరణ్ కోట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ లు ఐజి ఆఫీస్ కి అటాచ్ చేయడం జరిగింది. అలాగే పెద్దేముల్ ఎస్సై గిరెన్న, యాలాల ఎస్సై శంకర్ లు జిల్లా ఎస్పీ ఆఫీస్ కు అటాచ్ చేసినట్లు జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇదిలా ఉంటే ప్రస్తుతం వికారాబాద్ పట్టణ సీఐ గా విధులు నిర్వహిస్తున్న ఏ.నాగరాజు పై కూడా సస్పెన్షన్ వేటు పడింది. గతంలో జోగిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మైనర్ బాలికపై జరిగిన అత్యాచారానికి సంబంధించిన కేసు దర్యాప్తులో అలసత్వం వహించడమే కాక, అవకతవకలకు పాల్పడ్డాడని మల్టీ జోన్ - 2 ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వి.సత్యనారాయణ ఆయనపై సస్పెన్షన్ వేటు వేశారు.

# దుర్గామాత ఆశీస్సులు పర్వేధ గ్రామ ప్రజల పైన ఉండాలి



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** పర్వేధ లో దేవి నవరాత్రి ఉత్సవాలో భాగంగా కనకదుర్గ దేవి అమ్మవారి విగ్రహామును పర్వేద ధర్మసత్రంలో ప్రతిష్టించారు. విగ్రహ ప్రతిష్ట, అనంతరం పర్వేద మాజీ ఎంపిటిసి వెంకట్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రజల మీద ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**జగిత్యాలజిల్లా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండలంలోని బిబి రాజు పల్లి గ్రామానికి చెందిన రాగల్ల నరేష్ 43 సంవత్సరాలు, రజక కులం. గత కొన్ని నెలలుగా మద్యానికి బానిసైనాడని, అంతేగాక గత కొన్ని రోజుల నుంచి నరేష్ మానసిక పరిస్థితి బాగా లేకపోవడంతో ఆసుపత్రిలో చూపించిన ఫలితం లేదని తెలియజేరు.ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినాడని అతని భార్య రాగల్ల పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లపం

# మహేశ్వరంలో నూతన ప్రెస్ క్లబ్ ని ఏర్పాటు చేసిన విలేకరులు

## ప్రెస్ క్లబ్ కార్యాలయానికి ప్రారంభించిన సీనియర్ జర్నలిస్ట్ రఘుపతి





**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం మండల కేంద్రంలో నూతన ప్రెస్ క్లబ్ ని ఏర్పాటుచేసిన మహేశ్వరం మండల జర్నలిస్టులు గురువారం ఉదయం 11గంటలకు మహేశ్వరం హనుమాన్ దేవాలయ సమీపంలో ఒక షేటర్ ని అద్దెకు తీసుకోని ప్రజందరికి అందరికి అందుబాటులో ఉండేవిదంగా ప్రెస్ క్లబ్ ని ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని పూలతో అలంకరించి పండితులతో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహేశ్వరం సీనియర్ జర్నలిస్ట్ రఘుపతి రిబ్బన్ కట్ చేసి కార్యాలయానికి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టులు ఎప్పుడు ప్రజలవైపు ఉండాలని ప్రజాసమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి చేరావేయాలని, ఎకపక్షంగా ఎప్పుడు ప్రవర్తించరాదని అయన సూచించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల పరిధిలోని, ప్రింట్, మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కొండా సురేఖను బర్తరఫ్ చేయాలి

## సిఎం రేవంత్ ఎందుకు స్పందించడం లేదు

## రాజకీయం కోసం సినిమావాళ్లను అవమానిస్తారా

## మండిపడ్డ బిఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** అక్కినేని నాగచైతన్య, సమంత విడిపోవడానికి మాజీ మంత్రి కేటీఆరే కారణమంటూ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనాన్ని సృష్టిస్తోంది. ఈ వ్యాఖ్యలను ప్రతీఒక్కరూ ఖండిస్తున్నారు. సినీ ప్రముఖులు మంత్రి వ్యాఖ్యలను తప్పుబడుతున్నారు. తాజాగా మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ స్పందించారు. కొండా సురేఖను రాహుల్ గాంధీ మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కొండా సురేఖ వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. కొండా సురేఖ మాటలు రాజకీయాలు అంటే అసహ్యం వేస్తోందన్నారు. కొండా సురేఖ రాజకీయం కోసం సినిమా పరిశ్రమ వాళ్ళను అవమానించారన్నారు. సినిమా పరిశ్రమలో ఉన్న వాళ్ళను తప్పుడు వ్యక్తులుగా మంత్రి చిత్రీకరించారన్నారు. మంత్రి పొంగులేటి కుమారుడి చేతి వాచ్ వ్యవహారంలో ఈడీ రైడ్స్ జరిగాయని బీఆర్ఎస్ నేత అన్నారు. పొంగులేటి ఇంట్లో 1600 కోట్లు దొరికినట్లు ప్రచారం జరిగిందని.. బంగారం పెద్ద మొత్తంలో దొరికినట్లు తెలిస్తుందన్నారు. పొంగులేటి నివాసంలో ఏం దొరికిందో ఈడీ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. లెక్కకు మించిన ఆదాయం దొరికితే ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. రైడ్స్ తర్వాత గౌతమ్ ఆదానీ, పొంగులేటి, సునీల్ కనుగోలు ఐటీసీ కోహినూర్‌లో భేటీ అయ్యారని తెలిపారు. గౌతమ్ ఆదానీని అడ్డం పెట్టుకుని ఈడీ కేసుల నుంచి పొంగులేటి బయటపడే ప్రయత్నం చేస్తున్నారా అని ప్రశ్నించారు. బీజేపీతో అంటకాగే వ్యాపారవేత్తతో కాంగ్రెస్ నేతలకు ఏం పని అని అడిగారు. ప్రభుత్వపరమైన మీటింగ్ అయితే హోటల్‌లో ఎందుకు కలిశారని నిలదీశారు.హైడ్రా విషయంలో హైకోర్టు హెచ్చరించినా సీఎం రేవంత్ రెడ్డి ఆర్డినెన్స్ తెచ్చారన్నారు. బీజేపీ గవర్నర్ హైడ్రా ఆర్డినెన్స్‌కు ఆమోదం తెలిపారని అన్నారు. కేటీఆర్‌ను టార్గెట్ చేసి దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. కేటీఆర్, హరీష్ రావులపై దాడులు చేస్తామని మైనంపల్లి అంటున్నారన్నారు. మూసీ సుందరీకరణపై పాలసీ డాక్యుమెంట్ ఉందా అని ప్రశ్నించారు. మూసీ సుందరీకరణపై పరివాహక ఎమ్మెల్యేలతో మీటింగ్ ఎందుకు పెట్టలేదని అడిగారు. జీహెచ్ఎంసీకి సంభంధం లేకుండా రేవంత్ రెడ్డి హైడ్రాను పెట్టుకున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి నష్టం చేస్తున్నారంటూ దాసోజు శ్రవణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.



# మూడు ఫామ్‌హౌజ్‌లు ఎక్కడో చూపండి: సబిత

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** నాకొడుకులకు మూడు ఫామ్ హౌజ్‌లు ఎక్కడ ఉన్నాయో చూపాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సవాల్ చేశారు. కుమారుల ఫాంహౌస్‌లు కూల్చాలా? వద్దా?' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సబిత స్పందించారు. ఆత్మాభిమానం కన్నా మించిన ఆస్తి లేదని నమ్మిన వ్యక్తినని చెప్పారు. సీఎంగానీ, ఇంకెవరైనా వ్యక్తుల ముందుగానీ ' పేద ఏడుపులు' ఏడ్చిన సందర్భం నాకు దేవుడు కలిగించలేదు. ముఖ్యమంత్రిని, ఆయన మాట తీరుని తెలంగాణ సమాజం గమనిస్తోంది. మా అబ్బాయి కడుతున్న 'ఇల్లు' మినహాయించి, మిగతా మూడు ఫాంహౌస్‌లు ఎక్కడ ఉన్నాయో బయటపెట్టండి. వ్యక్తిగతంగా ఎన్ని రకాలుగా టా÷-గ్గ్ ÷ట్ చేసినా ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటా'అని సబితా ఇంద్రారెడ్డి ఎక్స్ వేదికగా వెల్లడించారు.

# క్రీడారంగానికి ప్రత్యేక ప్రోత్సాహం

## క్రీడా వర్సిటీతో అందరికీ శిక్షణ ఇప్పిస్తాం

## గడచిన పదేళ్లలో క్రీడారంగాన్ని విస్మరించారు

## యువతను సన్మార్గంలో నడిపేందుకు క్రీడలకు ప్రోత్సాహం

## సిఎం కప్ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత బిఆర్ఎస్ ప్రభుత్వం క్రీడలను నిర్లక్ష్యం చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. సీఎం కప్ క్రీడా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ. రాబోయే రోజుల్లో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీతో పాటు అకాడమీని ప్రారంభించి క్రీడాకారులందరికీ శిక్షణ ఇస్తామని తెలిపారు. చదువే కాదు.. క్రీడల్లో రాణించినా మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. మతాలకు అతీతంగా దేశ ప్రతిష్ఠను పెంచేది క్రీడాకారులేనని సీఎం అన్నారు. ఏళ్ల క్రితం హైదరాబాద్‌లో ఏషియన్ గేమ్స్ సహా ఇతర క్రీడలు నిర్వహించారు. అప్పుడు హైదరాబాద్ దేశానికి ఆదర్శంగా నిలిచింది. కానీ, తెలంగాణ వచ్చిన తర్వాత క్రీడలను నిర్లక్ష్యం చేశారు. యువత డ్రగ్స్, గంజాయికి అలవాటు పడుతుంటే ఎంతో బాధపడ్డాం. కానీ, ప్రస్తుతం క్రీడలకు హైదరాబాద్ హబ్‌లా మారేలా కృషి చేస్తున్నాం. బాక్సింగ్‌లో రాణిస్తున్న నిఖత్ జరీన్‌కు డీఎస్పీ ఉద్యోగం ఇచ్చాం. క్రికెటర్ సిరాజ్‌కు ఉద్యోగం ఇచ్చి.. ఆర్థికంగా ఆదుకునే ప్రయత్నం చేశాం. గతంలో రాష్ట్రానికి, దేశానికి పేరు తెచ్చిన క్రీడాకారుల కుటుంబాలను ఆదుకుంటాం. అండర్-17 క్రికెట్ టీమ్‌ను తెలంగాణ ప్రభుత్వం దత్తత తీసుకుంది. ఒలింపిక్స్‌లో భారత్ పరిస్థితిని యువత ఆలోచించాలి. అందుకే తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. కులం, మతంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ కలిసే చోటు క్రీడా మైదానాలు మాత్రమే అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 25 ఏళ్ల కింద క్రీడల్లో హైదరాబాద్ దేశానికే ఆదర్శంగా నిలిచింది.. కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం క్రీడలను నిర్లక్ష్యం చేసిందని సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. గత ప్రభుత్వ హయాంలో క్రీడకారులను నిర్లక్ష్యం చేస్తే.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక క్రీడల్లో రాణించిన వారికి ఉద్యోగాలు, ప్రోత్సాహకాలు ఇచ్చి గౌరవించామన్నారు. ఇదే ఎల్బీ స్టేడియంలో వేలాది మంది అభిమానుల మధ్య నేను ప్రమాణస్వీకారం చేశాను. నాపై అప్పుడు ఎలాంటి అభిమానం చుపించారో.. ఇప్పుడు అదే అభిమానం చూపించడం సంతోషంగా ఉంది. భవిష్యత్‌లో తెలంగాణ ని స్పోర్ట్స్ హబ్‌గా మారుస్తాం.

# 2.26 లక్షల మొబైల్ ఫోన్ల బ్లాక్ .. కేంద్ర టెలికం శాఖ యోచన..!



రోజురోజుకు పెరిగిపోతున్న సైబర్ నేరాలను కట్టడి చేసేందుకు కేంద్రం మరి కొన్ని చర్యలకు సిద్ధమైందని సమాచారం. నకిలీ పత్రాలతో పొందిన, సైబర్ క్రైమ్‌ల్లో భాగస్వామ్యం గల సిమ్ కార్డుల రద్దు కోసం కేంద్రం సిద్ధమైందని వినికిడి. ప్రతిపాదిత చర్యలకు కేంద్రం దిగితే 2.17 కోట్ల సిమ్ కార్డులు రద్దు కావడంతోపాటు 2.26 లక్షల మొబైల్ ఫోన్లు బ్లాక్ అవుతాయని మీడియాలో కథనాలు వచ్చాయి. ఇటీవల కేంద్ర హోంశాఖ నిర్వహించిన సమీక్షలో సిమ్ కార్డుల కనెక్షన్ల రద్దు కోసం సిద్ధం చేసిన నివేదికను టెలికం శాఖ అధికారులు వెల్లడించారని తెలుస్తోంది. బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్, ఆర్బీఐ, జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ), ఆదాయం పన్ను విభాగం, సీబీఐ అధికారులు, ఇతర భద్రతా సంస్థల అధికారులు, నిపుణులు, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల సీనియర్ అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. కొత్త సిమ్ కార్డులు జారీ చేస్తున్నప్పుడు 'నో యువర్ కస్టమర్ (కేవైసీ) నిబంధన సమర్ధవంతంగా అమలు చేయడానికి పలు చర్యలు తీసుకుంటున్నట్లు టెలికం శాఖ అధికారులు తెలిపారు. కంబోడియా కేంద్రంగా సైబర్ నేరాలు జరుగుతున్నాయని గత మార్చిలో మీడియాలో కథనాలు వచ్చాయి. కంబోడియాలో చిక్కుకుపోయిన సుమారు 5000 మంది భారతీయులతో అక్కడి సైబర్ మోసగాళ్లు సైబర్ నేరాలు చేయిస్తున్నారని ఆ వార్తల సారాంశం. చిక్కుకుపోయిన భారతీయుల ఇష్టానికి వ్యతిరేకంగా.. డేటా ఎంట్రీ పోస్టులకు భారీ వేతనాల ఆశ పెట్టి సైబర్ మోసాలు చేయించారు. టెలీ కాలర్లుగా ఫోన్లు చేసి క్రిప్టో కరెన్సీలో పెట్టుబడులతో భారీ లాభాలొస్తాయని వీరు నమ్మిస్తుంటారు. ఈ సంగతి బయట పడటంతో అప్రమత్తమైన కేంద్రం.. వివిధ శాఖల అధికారులతో కమిటీని నియమించింది.




## వినూత్న ఆలోచన.. ఫ్లిప్‌కార్ట్‌లో యెజ్డీ అమ్మకాలు

ముంబై: వాహన విక్రయాలను పెంచుకోవడానికి యెజ్డీ కంపెనీ వినూత్నంగా ఆలోచించింది. దీంతో ప్రముఖ ఈ-కామర్స్ వేదిక ఫ్లిప్‌కార్ట్‌లో జావా యెజ్డీ మోటర్‌సైకిళ్లు లభించనున్నాయి. అవును.. ఇప్పటిదాకా స్మార్ట్‌ఫోన్లు, టెలివిజన్లు ఇతర కన్జ్యూమర్ డ్యూరబుల్స్, గృహోపకరణాలు, దుస్తులు, పాదరక్షలు, కన్జ్యూమర్ గూడ్స్ మొదలగునవి అమ్ముతున్న ఫ్లిప్‌కార్ట్‌లో ఇకపై యెజ్డీ అమ్మకాలు జరుగుతాయని సోమవారం ఈ బ్రాండ్ మాతృ సంస్థ క్లాసిక్ లెజెండ్స్ ప్రకటించింది. ఈ మేరకు ఇరు సంస్థల మధ్య ఒప్పందం జరిగిందని, ఇది భారతీయ ప్రీమియం మోటర్‌సైకిల్ మార్కెట్‌లో కీలక పరిణామమని పేర్కొన్నది. ఫ్లిప్‌కార్ట్‌తో జట్టు కట్టడం వల్ల అందులోని 50 కోట్లకుపైగా కస్టమర్లకు తమ బ్రాండ్ చేరువ కాగలదన్న విశ్వాసాన్ని ఈ సందర్భంగా క్లాసిక్ లెజెండ్స్ సీఈవో ఆశిష్ సింగ్ జోషి వ్యక్తం చేశారు. ఇదిలావుంటే ఫ్లిప్‌కార్ట్‌లో యెజ్డీ మోటర్‌సైకిళ్ల కొనుగోలుపై నో-కాస్ట్ ఈఎంఐ, బై నౌ-పే లేటర్ స్కీములు, డౌన్ పేమెంట్ లేకుండా ఈఎంఐ ప్లాన్ల వంటివీ అందుబాటులో ఉంటాయని చెప్తున్నారు. కస్టమర్లు ఎంపిక చేసిన మాడళ్లపై రూ.22,500 విలువైన ప్రయోజనాలనూ పొందవచ్చు. యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డు వినియోగం తదితర మార్గాల ద్వారా వీటిని అందుకోవచ్చు. కాగా, జావా, యెజ్డీ, బీఎస్ఏ శ్రేణిలో క్లాసిక్ మోటర్‌సైకిళ్ల బ్రాండ్లున్నాయి.

## కొత్త అసెట్ క్లాస్‌ను తెచ్చిన సెబీ మార్కెట్స్ రెగ్యులేటర్



న్యూఢిల్లీ: మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ ఓ కొత్త అసెట్ క్లాస్‌ను పరిచయం చేసింది. అసెట్ కన్‌స్ట్రక్షన్‌లోని ఫ్లెక్సిబిలిటీ టర్మ్‌ల్లో మ్యూచువల్ ఫండ్స్, పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సర్వీసుల మధ్యనున్న అంతరాన్ని అధిగమించడానికి హై-రిస్క్ ప్రొఫైల్ ఇన్వెస్టర్ల కోసం దీన్ని తెచ్చింది. ఇందులో ఒక్కో ఇన్వెస్టర్‌కు కనీస పెట్టుబడి పరిమాణం రూ.10 లక్షలుగా ఉన్నది. అలాగే ప్యాసివ్ స్కీముల కోసం ఎంఎఫ్ లైట్-టచ్ ఫ్రేమ్‌వర్క్‌కు ఆమోదం తెలిపింది. కాగా, సోమవారం జరిగిన సెబీ బోర్డు సమావేశంలో ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కు సవరణసహా మొత్తం 17 ప్రతిపాదనలకు పచ్చజెండా ఊపారు. సెబీ చైర్‌పర్సన్ బచ్‌పై హిండెన్‌బర్గ్ ఆరోపణల తర్వాత జరిగిన తొలి బోర్డు సమావేశం ఇదే.

## యూఎస్ వెళ్లేవారికి శుభవార్త! 2.5 లక్షల వీసా స్లాట్లు




భారత్ నుంచి యూఎస్ వెళ్లే వారి సంఖ్య ఏటా పెరుగుతోంది. 2024లో ఇప్పటివరకు 12 లక్షల మంది అమెరికా వచ్చినట్లు యూఎస్ ప్రతినిధులు ప్రకటన విడుదల చేశారు. వీసాల కోసం పర్యాటకులు, నైపుణ్యం కలిగిన కార్మికులు, విద్యార్థుల నుంచి డిమాండ్ పెరుగుతోందన్నారు. దాంతో భారతీయ ప్రయాణికుల కోసం అదనంగా 2,50,000 వీసా అపాయింట్‌మెంట్‌లను కేటాయించినట్లు పేర్కొన్నారు. అమెరికా రాయబార కార్యాలయం విడుదల చేసిన ప్రకటక ప్రకారం..2024లో ఇప్పటివరకు 1.2 మిలియన్లకు(12 లక్షలు) పైగా భారతీయులు యుఎస్‌కు వచ్చారు. 2023లో ఇదే కాలంతో పోలిస్తే వీరి సంఖ్య 35 శాతం పెరిగింది. సుమారు 60 లక్షల మంది భారతీయులు యూఎస్‌ను సందర్శించడానికి నాన్-ఇమ్మిగ్రెంట్ వీసాను కలిగి ఉన్నారు. పర్యాటకులు, నైపుణ్యం కలిగిన కార్మికులు, విద్యార్థుల నుంచి వీసాల కోసం భారీగా డిమాండ్ ఏర్పడుతోంది. దాంతో భారతీయ ప్రయాణికుల కోసం అదనంగా 2,50,000 వీసా అపాయింట్‌మెంట్‌లను కేటాయించారు.ఈ సందర్భంగా యూఎస్ రాయబారి ఎరిక్ గార్సెట్టి మాట్లాడుతూ..'ఇండియా-యూఎస్ మిషన్‌లో భాగంగా గడిచిన రెండేళ్లలో పది లక్షల మంది నాన్-ఇమ్మిగ్రెంట్ వీసా కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఏడాది వేసవిలో స్టూడెంట్ వీసాలను రికార్డు స్థాయిలో ప్రాసెస్ చేశాం. ఇరు దేశాల మధ్య వ్యాపారాలను సులభతరం చేయడానికి, పర్యాటకాన్ని పెంపొందించడానికి దృష్టి సారిస్తున్నాం. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇరు దేశాల మధ్య వీసా ప్రక్రియను మెరుగుపరచాలని, వేగవంతం చేయాలని నిర్దేశించారు. ఇండియా నుంచి అమెరికా రావాలనుకుంటున్న వారి డిమాండ్‌ను తీర్చేందుకు అవిశ్రాంతంగా పని చేస్తున్నాం' అని చెప్పారు.అమెరికా గతంలో విడుదల చేసిన గణాంకాల ప్రకారం..అక్టోబర్ 2022 నుంచి సెప్టెంబర్ 2023 వరకు జారీ చేసిన మొత్తం 6,00,000 విద్యార్థి వీసాల్లో దాదాపు నాలుగింట ఒక వంతు భారతీయులే ఉండడం విశేషం. సందర్శకుల వీసా అపాయింట్‌మెంట్‌ల కోసం వేచి ఉండే సమయాన్ని 75 శాతానికి తగ్గించారు.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు దీపావళి కానుక!

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు డియర్‌నెస్ అలవెన్స్ (డీఏ) పెంపు కోసం ఆతృతగా ఎదురు చూస్తున్నారు. అక్టోబర్‌లో అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉన్నా దీనికి సంబంధించిన సమాచారమేదీ ఇంకా బయటకు రాలేదు. గతేడాది అక్టోబర్ మొదటి వారంలో డీఏ పెంపును ప్రకటించారు. నివేదికల ప్రకారం.. దీపావళికి ముందు ప్రభుత్వం 3-4 శాతం డీఏ పెంపును ప్రకటించే అవకాశం ఉంది. దీని ?ప్రకారం రూ. 18,000 బేసిక్ జీతం ఉన్న ఉద్యోగికి నెలకు రూ. 540-720 జీతం పెరుగుతుంది. ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ ఉన్నట్లే పెన్షనర్లకు డియర్‌నెస్ రిలీఫ్ (డీఆర్) అందజేస్తారు. రెండూ సంవత్సరానికి రెండుసార్లు జనవరి, జూలై నెలల్లో సవరిస్తారు. ప్రస్తుతం కోటి మందికి పైగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు 50 శాతం డీఏ పొందుతున్నారు. ఈ ఏడాది మార్చిలో ప్రభుత్వం ఇప్పటికే డీఏ, డీఆర్‌లను 4 శాతం పెంచింది. వాటిని బేసిక్ పేలో 50 శాతానికి తీసుకువచ్చింది. డీఏలో పెరుగుదల శాతం ఆల్ ఇండియా కన్జ్యూమర్ ప్రైస్ ఇండెక్స్ (ఏఐసీపీఐ)పై ఆధారపడి ఉంటుంది.




# మెగా ఐపీఓ వేవ్!

**రూ. 1.5 లక్షల కోట్లు... 75 కంపెనీలు**

**నిధుల వేట కోసం భారీ క్యూ..**

**ఈ ఏడాది ఇప్పటికే లిస్టింగ్స్‌బీ రూ.64,000 కోట్లకు పైగా సమీకరణ**

**2021 నాటి ఆల్‌టైమ్ రికార్డును బ్రేక్ చేసే చాన్స్!**



స్టాక్ మార్కెట్లో బుల్ రంకెల నేపథ్యంలో పబ్లిక్ ఆఫర్లు (ఐపీఓ) పోటెత్తుతున్నాయి. ఈ ఏడాది ఇప్పటికే 62 కంపెనీలు దాదాపు రూ.64,513 కోట్ల భారీ మొత్తాన్ని సమీకరించాయి. ఇందులో బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ (రూ. 6,550 కోట్లు), ఫస్ట్‌క్రై (రూ. 4,194 కోట్లు), ఓలా ఎలక్ట్రిక్ (రూ.6,146 కోట్లు), డిజిట్ ఇన్సూరెన్స్ (2,165 కోట్లు) తదితర దిగ్గజాలున్నాయి. గతేడాది మొత్తంమీద 57 కంపెనీలు కలిపి రూ.49,436 కోట్ల నిధులను మార్కెట్ నుంచి దక్కించుకున్నాయి. దీంతో పోలిస్తే ఈ ఏడాది 29 శాతం అధికం కావడం గమనార్హం. మరోపక్క, మరో 75 కంపెనీలు రూ.1.5 లక్షల కోట్ల నిధుల వేట కోసం ఆవురావురుమంటూ వేచిచూస్తున్నాయి. ఇందులో 23 కంపెనీలకు సెబీ గ్రీన్ సిగ్నల్ కూడా లభించింది. హ్యుందాయ్ ఇండియా, స్విగ్గీకి ఇప్పటికే సెబీ ఇప్పటికే ఓకే చెప్పగా... తాజాగా విశాల్ మెగామార్ట్, ఆక్మే సోలార్, మమతా మెషినరీకి కూడా ఆమోదం లభించింది. సెబీ లైన్ క్లియర్ చేసిన ఐపీఓల విలువ దాదాపు రూ.72,000 కోట్లు! మిగా 53 కంపెనీలు రూ.78 వేల కోట్ల నిధుల సమీకరణ బాటలో ఆమోదం కోసం వేచి చూస్తున్నాయి. కాగా, రూ. 1,19,882 కోట్ల నిధుల సమీకరణతో 2021 ఏడాది అత్యధిక ఐపీఓల రికార్డును దక్కించుకుంది. మార్కెట్ రికార్డు పరుగుల నేపథ్యంలో మూడేళ్ల తర్వాత పబ్లిక్ ఇష్యూలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే ఆమోదం లభించినవి డిసెంబర్‌లోపు గనుక ఐపీఓలను పూర్తి చేసుకుంటే 2024 గత రికార్డును బ్రేక్ చేసే చాన్సుంది!!

# రవాణా ఛార్జీలు పెంపు!

ప్రముఖ కొరియర్ సర్వీస్ ప్రొవైడర్ బ్లూ డార్ట్ ఎక్స్‌ప్రెస్ రవాణా ఛార్జీలను పెంచుతున్నట్లు తెలిపింది. 2025 జనవరి 1 నుంచి కొత్త ధరలు అమలులోకి వస్తాయని పేర్కొంది. పెరుగుతున్న కార్యాచరణ ఖర్చులు, ద్రవ్యోల్బణం కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ ప్రకటనలో స్పష్టం చేసింది. కంపెనీ తెలిపిన వివరాల ప్రకారం..ఎయిర్‌లైన్ నిర్వహణ ఖర్చులు, మౌలిక సదుపాయాలు, ఇన్‌పుట్ ఖర్చులు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం కారణంగా దీర్ఘకాలిక వ్యయాలు అధికం అవుతున్నాయి. దాంతో ప్రస్తుతం ఉన్న రవాణా ఛార్జీలను దాదాపు 9-12 శాతం పెంచాలని నిర్ణయించారు. జనవరి 1, 2025 నుంచి ఈ ధరల పెంపు అమలు చేయబోతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బ్లూ డార్ట్ మేనేజింగ్ డైరెక్టర్ బాల్ఫోర్ మాన్యుయెల్ మాట్లాడుతూ..'వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమస్యల పరిష్కారానికి, వారికి మరింత సమర్థంగా సేవలందించేందుకు ఈ ధరల పెంపు చాలా అవసరం. ఇది కంపెనీ నెట్‌వర్క్‌ను విస్తరించడానికి, అధునాతన సాంకేతికతలను ఉపయోగించడానికి ఎంతో ఉపయోగపడుతుంది' అన్నారు.



# బోణీ బాగుండాలి

**మహిళల టి20 ప్రపంచకప్‌లో నేడు భారత్ తొలి మ్యాచ్**

**న్యూజిలాండ్‌తో మొదటి పోరు**

**రాత్రి గం. 7:30 నుంచి స్టార్ స్పోర్ట్స్, డిస్నీ హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం**

దుబాయ్: తొమ్మిదో ప్రయత్నంలోనైనా ఐసీసీ ట్రోఫీని సొంతం చేసుకోవాలనే లక్ష్యంతో ఉన్న భారత మహిళల జట్టు టి20 ప్రపంచకప్ టైటిల్ వేటను నేడు ఆరంభించనుంది. తొలి మ్యాచ్‌లో పటిష్టమైన న్యూజిలాండ్ జట్టుతో టీమిండియా తలపడనుంది. ఇప్పటి వరకు జరిగిన ఎనిమిది టి20 ప్రపంచకప్‌లలో భారత్ ఒక్కసారి మాత్రమే ఫైనల్ (2020లో) చేరి రన్నరప్‌గా నిలిచింది. ఈసారి మాత్రం కొత్త చరిత్ర తిరగరాయాలని హర్మన్‌ప్రీత్ కౌర్ బృందం పట్టుదలతో ఉంది.



గ్రూప్ 'ఎ'లో భాగంగా శుక్రవారం జరగనున్న మ్యాచ్‌లో న్యూజిలాండ్ జట్టుతో టీమిండియా తలపడనుంది. గత ఏడాది వరల్డ్‌కప్ సెమీఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో ఓడి ఇంటిదారి పట్టిన టీమిండియా ఈసారి కప్‌తో తిరిగి రావాలంటే శుభారంభం లభించాలి.



# అజర్‌కు ఈడీ నోటీసులు

**హెచ్‌సీఏ అక్రమాలపై ఈడీ విచారణ షురూ**

**ఉప్పల్ పీఎస్‌లో కేసులు, ఏసీబీ ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈసీఆర్**

హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్ కమిటీ వరింగ్ ప్రెసిడెంట్, హెచ్‌సీఏ మాజీ అధ్యక్షుడు, భారత క్రికెట్ మాజీ కెప్టెన్ మహమ్మద్ అజారుద్దీన్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) గురువారం నోటీసులు జారీ చేసింది. హెచ్‌సీఏలో రూ.20 కోట్ల మోసంలో విచారణకు హాజరు కావాలని ఈడీ కోరింది. 2019 నుంచి 2023 వరకు హెచ్‌సీఏలో జరిగిన అక్రమాలపై ఉప్పల్ పోలీస్ స్టేషన్లో పలు ఫిర్యాదులు ఉన్నాయి. వీటికి తోడు ఉప్పల్ స్టేడియంలో హెచ్‌సీఏ అక్రమాలపై ఏసీబీ అధికారులు సైతం పలు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. వీటి ఆధారంగా ఈడీ అధికారులు ఈసీఆర్ నమోదు చేశారు.%అజారుద్దీన్ పదవీకాలంలో క్రికెట్ బాల్స్, బకెట్ చైర్స్, జిమ్ పరికరాలకు కొనుగోళ్లలో భారీగా అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలోనే హెచ్‌సీఏలో అక్రమాలపై ఈడీ నజర్ పెట్టింది. ఈ నేపథ్యంలో పూర్తిస్థాయిలో హెచ్‌సీఏలోని అక్రమాలపై విచారణకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగింది. కాగా ఇదే కేసులో మాజీ క్రికెటర్లు అర్షద్ అయూబ్, శివలాల్ యాదవ్‌ను గత డిసెంబర్‌లో ఈడీ అధికారులు విచారించారు.

**గతంలోనూ విచారణ..**

ఇదే రూ.20 కోట్ల అంశానికి సంబంధించి హెచ్‌సీఏ మాజీ అధ్యక్షుడు, బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్‌కు ఈడీ అధికారులు గత డిసెంబర్‌లో నోటీసులు జారీ చేశారు. ఈ ఏడాది జనవరి మొదటి వారంలో ఈడీ ఎదుట హాజరుకావాలని వినోద్‌కు నోటీసులు పంపి, విచారించారు. ఉప్పల్ స్టేడియం మరమ్మతుల వ్యవహారంలో అక్రమాలకు పాల్పడి నిధులు స్వాహా చేశారని, అవినీతి నిరోధక శాఖ మూడు కేసులు నమోదు చేసింది. ఈ కేసుల ఆధారంగా మనీ లాండరింగ్ చట్టం కింద మరో కేసును నమోదు చేసిన ఈడీ దర్యాప్తు చేపట్టింది. ఇదే వ్యవహారంలో గత నవంబర్‌లో తెలంగాణ వ్యాప్తంగా 9 చోట్ల సోదాలు నిర్వహించింది. ఈ సోదాల్లో డాక్యుమెంట్లు, డిజిటల్ పరికరాలు, రూ.10,39,000ల నగదును ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

# పాక్, బంగ్లా బోణీ

**స్కాట్లాండ్‌పై బంగ్లాదేశ్ గెలుపు**

**లంకను చిత్తుచేసిన పాకిస్థాన్**

**తొలి రోజే స్పిన్నర్ల హవా**

**మహిళల టీ20 ప్రపంచకప్**

**యూఏఈ వేదికగా ఐసీసీ నిర్వహిస్తున్న మహిళల టీ20 ప్రపంచకప్ గురువారం అట్టహాసంగా ప్రారంభమైంది. స్పిన్‌కు అనుకూలించే షార్జాలో జరిగిన మొదటి రోజు రెండు 'లో స్కోరింగ్' మ్యాచ్‌లలో బౌలర్లు వికెట్ల పండుగ చేసుకోగా బ్యాటర్లు విఫలమయ్యారు. తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్.. స్కాట్లాండ్‌ను ఓడించి గెలుపు బోణీ చేసింది. మరో మ్యాచ్‌లో పాకిస్థాన్.. శ్రీలంకను ఓడించి ఈ టోర్నీని విజయంతో మొదలుపెట్టింది. రెండు మ్యాచ్‌లలోనూ స్పిన్నర్లకే ఎక్కువ వికెట్లు దక్కాయి.**



షార్జా: మహిళల ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్, పాకిస్థాన్ బోణీ కొట్టాయి. ఇరు మ్యాచ్‌లలోనూ స్పిన్నర్లు పూర్తి ఆధిపత్యం చెలాయించడంతో ఆసియా జట్లు శుభారంభం చేశాయి. గురువారం షార్జా వేదికగా గ్రూప్-బీలో స్కాట్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో బంగ్లా 16 పరుగుల తేడాతో గెలుపొందింది. బ్యాటింగ్‌లో విఫలమైనా ఆ జట్టు బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో బంగ్లా శుభారంభం చేసింది. ఇక గ్రూప్-ఏలో శ్రీలంకతో తలపడ్డ పాకిస్థాన్ కూడా స్పిన్‌తో ప్రత్యర్థిని దెబ్బకొట్టి 31 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన పాక్.. 20 ఓవర్లలో 116 పరుగులకు ఆలౌట్ అయింది. పాక్ సారథి ఫాతిమా సనా బ్యాట్ (30)తో పాటు బంతి (2/10)తోనూ రాణించి ఆ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించింది. ఛేదనలో లంక కూడా తడబడి 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 85 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆ జట్టులో నీలాక్షి డి సిల్వ (22), విష్మి గుణరత్నె (20) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. సనాకు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

**బంగ్లా బోణీ:** టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లా.. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 119 పరుగులు చేసింది. ఆ జట్టులో సోభనా మొస్త్రి (38 బంతుల్లో 36, 2 ఫోర్లు), శాంతి రాణి (32 బంతుల్లో 29, 3 ఫోర్లు) రాణించారు. స్కాట్లాండ్ బౌలర్లలో సస్కియ హర్లీ (3/13) ఆకట్టుకుంది. 120 పరుగుల ఛేదనలో స్కాట్లాండ్ 103 పరుగుల వద్దే ఆగిపోయింది. ఓపెనర్ సారా బ్రైస్ (52 బంతుల్లో 49 నాటౌట్, 1 ఫోర్) చివరిదాకా పోరాడినా తన జట్టును విజయతీరాలకు చేర్చలేకపోయింది. బంగ్లా బౌలర్లు రితూ మోనీ (2/15) మరుఫా అక్తర్ (1/17), నహిదా అక్తర్ (1/19) స్కాట్లాండ్‌ను కట్టడిచేశారు. రితూకే 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. 2014 టీ20 ప్రపంచకప్‌లో గెలిచిన తర్వాత ఈ టోర్నీలో బంగ్లాకు పదేండ్ల అనంతరం ఇదే తొలి విజయం కావడం గమనార్హం.

**పాక్‌ను గట్టెక్కించిన స్పిన్నర్లు..**

ఈ ఏడాది మహిళల ఆసియా కప్ గెలిచిన ఊపు మీదున్న శ్రీలంకకు ప్రపంచకప్ తొలి మ్యాచ్‌లోనే షాక్ తగిలింది. ఆ జట్టు బ్యాటర్లు విఫలమైనా బౌలర్లు రాణించడంతో పాక్ గట్టెక్కింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు వచ్చిన పాకిస్థాన్‌కు చమారీ సేన తమ బౌలింగ్‌తో చుక్కలు చూపించింది. చమారి ఆటపట్టు (3/18), సుగంధిక (3/19), ప్రబోధని (3/20) తలా మూడు వికెట్ల చొప్పున పడగొట్టారు. పాక్ బ్యాటర్లలో ఫాతిమా సనా ఒక్కతే ఉన్నంతలో మెరుగ్గా ఆడింది. అనంతరం ఛేదనలో లంకేయులు క్రీజులోకి అలా వచ్చి ఇలా వెళ్లారు. పాక్ బౌలర్లలో సదియా ఇక్బాల్ (3/17) మూడు వికెట్లు పడగొట్టగా నశ్రా సంధు (2/15), ఒమైమ సొహైల్ (2/17) లంకను కోలుకోనీయకుండా చేశారు.

సంక్షిప్త స్కోరు

**బంగ్లాదేశ్:** 20 ఓవర్లలో 119/7 (సోభనా 36, శాంతి 29, సస్కియ 3/13)

**స్కాట్లాండ్:** 20 ఓవర్లలో 103/7 (సారా 49 నాటౌట్, రితూ 2/15)

**పాకిస్థాన్ :** 20 ఓవర్లలో 116 ఆలౌట్ (ఫాతిమా 30, నిదా 23, చమారి 3/18, సుగంధిక 3/19)

**శ్రీలంక:** 20 ఓవర్లలో 85/9 (విష్మి 20, నీలాక్షి 22, సదియా 3/17, ఫాతిమా 2/10)

# ఖుషీకి కాంస్యం



**లిమా (పెరూ):** ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ వరల్డ్ చాంపియన్‌షిప్‌లో భారత యువ షూటర్ ఖుషీ కపూర్ కాంస్యం నెగ్గింది. మహిళల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ (3పీ) ఫైనల్‌లో ఆమె.. 447.3 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచి కాంస్యం సాధించింది. నార్వే అమ్మాయిలు సిన్నొవె బెర్గ్ (458.4), కరోలిన్ లండ్ (458.3) వరుసగా స్వర్ణం, రజతం గెలుచుకున్నారు. ఈ టోర్నీలో భారత్ ఇప్పటి దాకా 10 స్వర్ణాలు, ఒక రజతం, నాలుగు కాంస్యాలు సాధించి 15 పతకాలతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది.

# ఐఓఏలో వైరం... ఎస్‌జీఎం చక్కదిద్దేనా?

## 25న ఏర్పాటు చేసిన ఐఓఏ చీఫ్ పీటీ ఉష

న్యూఢిల్లీ: భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ)లోని సహచరులతో ఏర్పడిన వైరంతో ఇబ్బంది పడుతున్న ఐఓసీ అధ్యక్షురాలు పీటీ ఉష ప్రత్యేక సర్వసభ్య సమావేశం (ఎస్‌జీఎం)ను ఏర్పాటు చేసింది. ఈ నెల 25న జరగబోయే ఈ మీటింగ్‌లో సమస్యలు, విబేధాలు, ఇతరత్రా అంశాలపై చర్చిద్దామని ఆమె పేర్కొంది. 'వివాదానికి దారి తీసిన అంశాలు, అసాధారణ సమస్యలు... ఇలా అన్నింటిపై చర్చించేందుకు ఎస్‌జీఎం నిర్వహించాలని నిర్ణయించాను. ఈ నెల 25న ఆఫీస్ బేరర్లు, స్టేక్ హోల్డర్లంతా హాజరు కావాలని కోరుతున్నాను. ఈ ఎస్‌జీఎం హైబ్రిడ్ మీటింగ్. అంటే నియమావళిలోని ఆర్టికల్ 8.3 ప్రకారం ఎవరైనా సభ్యులు ప్రత్యక్షంగా హాజరు కాలేని పరిస్థితి ఉంటే ఆన్‌లైన్ మీటింగ్ ద్వారా కూడా పాల్గొనవచ్చు. దీనికి సంబంధించిన లింక్ ఐఓఏ వెబ్‌సైట్‌లో ఉంటుంది' అని ఉష ఐఓఏ సభ్యులకు ఈ%-%మెయిల్ పంపారు. ముఖ్యంగా ఒలింపిక్ సంఘానికి సీఈఓగా రఘురామ్ అయ్యర్‌ను నియమించడాన్ని ఎగ్జిక్యూటివ్ (ఈసీ) సభ్యులు ఏమాత్రం జీర్ణించుకోలేకపోతున్నారు.




# ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి

## అమ్మవారిని దర్శించుకున్న హోంమంత్రి అనిత



**విజయవాడ, (క్రైమ్ మిర్రర్):** శ్రీబాలాత్రిపుర సుందరీదేవి అలంకరణలో ఉన్న కనకదుర్గమ్మని హోంమంత్రి అనిత దర్శించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు చంద్రన్న పాలనలో చల్లగా ఉండాలని కోరుకున్నారు. దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా తొలిరోజున శ్రీబాలాత్రిపుర సుందరీదేవి అలంకరణలో కొలువై ఉన్న విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారిని హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో హోంమంత్రికి స్వాగతం పలికారు. అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి దర్శనాంతరం వేద పండితులు హోంమంత్రి అనితకు ఆశీర్వచనాన్ని అందజేశారు. ఈవో ఛైర్మన్ అమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలను ఆమెకు అందించారు. దేవీ శరన్నవరాత్రులలో తొమ్మిది రోజుల పాటు వివిధ అలంకరణలలో దర్శనమివ్వ నున్న అమ్మవారిని మొదటి రోజున శ్రీ బాలాత్రిపుర సుందరీదేవి అలంకారంలో దర్శించుకోవడం మహా భాగ్యమని హోం మంత్రి అనిత పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు హోం మంత్రి అనిత తెలిపారు.

# దలాల్ స్ట్రీట్‌లో యుద్ధ భయాలు

## మార్కెట్‌ను కుదిపేసిన ఘర్షణ వాతావరణం

### ఆవిరైన దాదాపు రూ.11 లక్షల కోట్లు

**ముంబయి, (క్రైమ్ మిర్రర్):** దలాల్ స్ట్రీట్‌లో యుద్ధ భయాలు అలముకొన్నాయి. ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య మదురుతున్న ఘర్షణ వాతావరణం మార్కెట్‌ను కుదిపేసింది. దీంతో సూచీలు కకావికలమయ్యాయి. దీనికి ఎఫ్అండ్ఓ ట్రేడింగ్‌పై సెబీ తీసుకున్న కఠిన నిర్ణయాలూ తోడయ్యాయి. ముఖ్యంగా రిలయన్స్, హెచ్‌డీఎఫ్‌సీ షేర్లలో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. దీంతో సెన్సెక్స్ 1750కి పైగా పాయింట్లు నష్టపోగా.. నిఫ్టీ 25,250 స్థాయికి చేరింది. మదుపర్ల సంపద దాదాపు రూ.11 లక్షల కోట్లు ఆవిరైంది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.464.3 లక్షల కోట్లకు చేరింది. అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి ప్రతికూల సంకేతాలతో ఆరంభంలోనే సూచీలు భారీ నష్టాలు చవిచూశాయి. ఉదయం 83,002.09 వద్ద నష్టాల్లో ప్రారంభమైన (క్రితం ముగింపు 84,266) సెన్సెక్స్ రోజంతా పడుతూనే ఉంది. ఇంట్రాడేలో 82,434.02 వద్ద కనిష్టాన్ని తాకిన సూచీ చివరికి 1769.19 పాయింట్ల నష్టంతో 82,497.10 వద్ద ముగిసింది. నిఫ్టీ 546.80 పాయింట్ల నష్టంతో 25,250.10 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.97 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో జేఎస్‌డబ్ల్యూ స్టీల్ (1.18 శాతం) మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టపోవడం గమనార్హం. ఎల్అండ్‌టీ, యాక్సిస్ బ్యాంక్, టాటా మోటార్స్, రిలయన్స్, మారుతీ సుజుకీ షేర్లు ప్రధానంగా నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ మళ్లీ 75.27 డాలర్ల స్థాయికి చేరింది. బంగారం ఔన్సు 2665.10 డాలర్ల వద్ద కొనసాగుతోంది. పశ్చిమాసియాలోని ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు ఎటువైపు దారితీస్తాయోనన్న ఆందోళనలు మదుపర్లలో నెలకొన్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న భయాల నేపథ్యంలో ముడి చమురు ధరలు పెరగడం మరో కారణం. ఇన్నాళ్లు 70-71 డాలర్ల వద్ద కొనసాగిన బ్యారెల్ ముడి చమురు ధర 75 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఎఫ్ అండ్ ఓ ట్రేడింగ్‌కు సంబంధించి నిబంధనలను ఇటీవల సెబీ కఠినతరం చేయడం కూడా మార్కెట్ నష్టాలకు మరో కారణం. ఇటీవల చైనా ప్రభుత్వం ప్రకటించిన ఉద్దీపన చర్యలతో ఆ దేశానికి చెందిన స్టాక్స్ రాణిస్తున్నాయి. దీంతో భారత్ నుంచి పెట్టుబడులు తరలిపోతున్నా యన్న ఆందోళనలూ మరో కారణంగా భావిస్తున్నారు.

# పిడుగుపాటుకు విద్యార్థి మృతి

**బాపట్ల, (క్రైమ్ మిర్రర్):** బాపట్ల జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. దసరా సెలవుల కారణంగా అమ్మమ్మ ఇంటికి వచ్చిన ఓ విద్యార్థిని పిడుగుపాటుకు గురై మరణించాడు. ఈ విషాద ఘటన బాపట్ల జిల్లా పాత చీరాలలో చోటు చేసుకుంది. ఫుడ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కోర్సు చదువుకుంటున్న విద్యార్థిని తులసీ రెండురోజుల క్రితం అమ్మమ్మ గ్రామానికి వచ్చింది. గురువారం తెల్లవారుజాము నుంచి ఉరుములు, మెరుపులతో వర్షం పడుతుండడంతో ఆరేసిన దుస్తులు తెచ్చేందుకు తులసీ డాబా పైకి వెళ్లింది. అదే సమయంలో ఆమెపై పిడుగుపడడంతో అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు.

# విభజనను మించిన నష్టం

## జగన్ పాలనపై మంత్రి నిమ్మల ఆగ్రహం

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** మరుగునపడిన వ్యవస్థలను త్వరలోనే గాడిలో పెడతామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం 18వేల కోట్ల రూపాయల బకాయిలు ఒక్క జలవనరుల శాఖలోనే పెట్టిందని ఆరోపించారు. జగన్ ప్రభుత్వంలో ఏపీకి తీవ్ర నష్టం జరిగిందని ఆరోపణలు చేశారు. రాష్ట్ర విభజన వల్ల ఏపీకి జరిగిన నష్టం కంటే 2019-24మధ్య వైసీపీ ప్రభుత్వంలో ఏపీకి ఎక్కువ నష్టం జరిగిందని అన్నారు. కొంతమంది అధికారులు కూడా ఇంకా పాత విధానంలోనే ఉన్నారని.. అన్నింటిని సరిదిద్దుతామని స్పష్టం చేశారు. ఉన్నతాధికారులూ, వ్యవస్థలోనూ ఇంకా మార్పు రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. వైసీపీకు ఊడిగం చేసే క్రమంలో కొందరు ఉన్నతాధికారులు పనివిధానం మర్చిపోయారని అనిపిస్తోందని మంత్రి నిమ్మల రామనాయుడు విమర్శలు చేశారు.

# ఏపీలో సీడ్ పథకం అమలు : మంత్రి సవిత

**విజయవాడ, (క్రైమ్ మిర్రర్):** కేంద్రప్రభుత్వం సహకారంతో ఏపీలో సీడ్ పథకం అమలు చేస్తున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖామంత్రి ఎస్ సవిత తెలిపారు. విజయవాడలో బీసీ సంక్షేమ శాఖలో కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలుపై నిర్వహించిన వర్క్ షాప్‌లో మంత్రి ఎస్ సవిత పాల్గొన్నారు. ఏపీలో ఇప్పటికే 6 జిల్లాలో సీడ్ పథకం అమలు... త్వరలో మిగిలిన 20 జిల్లాల్లో అమలు చేస్తున్నామని వివరించారు. సీడ్ పథకం కింద బీసీ- ఏలో ఉన్న సంచార జాతుల జీవన ప్రమాణాలు పెంచేలా నిర్ణయం తీసుకుంటున్నామని మంత్రి ఎస్ సవిత అన్నారు. 00 బీసీ హాస్టళ్లలో ఎస్ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. బీసీ హాస్టళ్లను తరుచూ సందర్శించాలని జిల్లా అధికారులను మంత్రి సవిత ఆదేశించారు. బీసీ హాస్టళ్లు , గురుకుల పాఠశాలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. బీసీ కులాల వృత్తుల్లో నైపుణ్యం పెంచి జీవనోపాధి పెంపొందించేలా ఆర్థిక చేయూత అందిస్తామని మంత్రి సవిత తెలిపారు. బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా అన్ని కాంపిటీటివ్ పరీక్షలకు శిక్షణ ఇస్తామని మంత్రి చెప్పారు. ఈ వర్క్ షాప్‌లో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్, డైరెక్టర్ మల్లికార్జున, ఎన్ఎం ఎంఎస్ఎంఈ డైరెక్టర్ జనరల్ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

## బాలాత్రిపుర సుందరిగా దర్శనమిచ్చిన దుర్గమ్మ
## అమ్మవారి ఆలయాల్లో నవరాత్రి శోభ



**విజయవాడ, (క్రైమ్ మిర్రర్):** తెలుగు రాష్ట్రాల్లో దేవీ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా మొదలయ్యాయి. ప్రధాన ఆలయాల్లో శరన్నవరాత్రి వేడుకలు సాగుతున్నాయి. ఈ నెల 3 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించే ఉత్సవాల్లో అమ్మవారు రోజుకో రూపంలో దర్శనం ఇవ్వనున్నారు. విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో దేవీనవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఏపీలోని పలు అమ్మవారి ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాల సందడి నెలకొంది. తొమ్మిది రోజుల పాటు నవరాత్రి ఉత్సవాలు జరుగనున్నాయి. రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల్లో ఇప్పటికే శరన్నవరాత్రి ఉత్సవాలు మొదలయ్యాయి. తెల్లవారుజాము నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అలంకరించారు. వివిధ నైవేద్యాలను సమర్పించారు. భక్తులు కూడా తెల్లవారుజాము నుంచే ఆలయాలకు క్యూ కట్టారు. ఉత్సవాల్లో భాగంగా రోజుకొక రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాలలో భక్తులకు దర్శనమిస్తుంటారు అమ్మవారు. నేటి నుంచి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవగా.. చివరి రోజు దుర్గాష్టమితో శరన్నవరాత్రి ఉత్సవాలు ముగియనున్నాయి. ఈరోజు ఒక్కో ఆలయంలో ఒక్కో రూపంలో ఆ దుర్గమ్మ భక్తులకు దర్శనమిస్తారు. తొలిరోజు విజయవాడలో శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా అమ్మవారు దర్శనమిస్తున్నారు. ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు అమ్మవారికి స్నాపనాభిషేకం అనంతరం 9 గంటలకు దర్శన భాగ్యం కల్పించారు. తొలిరోజు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా దర్శనమిస్తున్న అమ్మవారిని చూసేందుకు తెల్లవారుజామున నాలుగు గంటల నుంచే వినాయకుని గుడి వద్ద నుంచి క్యూ లైన్‌లో భక్తులు వేచి ఉన్నారు. శ్రీశైలం శ్రీ భ్రమరాంభికా మల్లికార్జున స్వామి దేవాలయంలో దసరా దేవిశరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా మొదలయ్యాయి. శ్రీస్వామి, అమ్మవారి యాగశాల ప్రవేశంతో ప్రత్యేక పూజలు చేసి దసరా ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు అర్చకులు. దసరా మహోత్సవాలను ఆలయ అర్చకులు, ఈవో పెద్దిరాజు దంపతులు ప్రారంభించారు. ఈరోజు సాయంత్రం శైలపుత్రిగా భ్రమరాంబికాదేవి భక్తులకు దర్శనమివనున్నారు. బృంగివాహనంపై కన్నులపండువగా శ్రీస్వామి అమ్మవార్లు గ్రామోత్సవం జరుగనుంది. ఏలూరు జిల్లాలో ఈరోజు నుంచి ఈ నెల 12 వరకు ద్వారకాతిరుమల కుంకుళ్లమ్మ ఆలయంలో దసరా శర్నవరాత్రి ఉత్సవాలు జరుగనున్నాయి. ఉత్సవాలలో రోజుకోక అలంకరణలో భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కలుగనుంది. ఈరోజు శ్రీ బాలాత్రిపుర సుందరీ దేవి అలంకరణలో భక్తులకు కుంకుళ్లమ్మ దర్శనమిస్తున్నారు. ఆ దేవదేవి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈరోజు శ్రీ సువర్ణ రజిత కవచ అలంకారణలో భక్తులకు శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారు దర్శనమిస్తున్నారు. అమ్మవారి దర్శనం కోసం ఆలయానికి భక్తులు పోటెత్తారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో కలకత్తా కాళీమాతగా కొలవబడుతున్న ఈడేపల్లిలోని శ్రీ శక్తి అమ్మవారి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారికి విశేష పూజలు నిర్వహించిన అనంతరం శక్తి పటాల ప్రదర్శనలు ప్రారంభమయ్యాయి. కలకత్తాలో మాదిరి దసరా తొమ్మిది రోజులు ఇక్కడ కూడా శక్తి పటాలు కట్టడం అనవాయితీగా వస్తోంది. అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా శరన్నవరాత్రులు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ పాలకవర్గం అన్ని ఏర్పాట్లు చేసింది. కాకినాడలోని అన్నవరం దేవస్థానంలో శరన్నవరాత్రులు వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. దేవస్థానంలో వెలసిన వనదుర్గ, కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మొదటి రోజు బాలా త్రిపుర సుందరి దేవి అవతారంతో భక్తులకు అమ్మవార్లు దర్శనమిస్తున్నారు. ఉత్సవాల నేపథ్యంలో ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అమ్మవార్ల దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. విజయవాడ, బాసర, శ్రీశైలం, జోగులాంబ, భద్రకాళి ఆలయాల్లో ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి.

# చంద్రబాబు అబద్దాన్ని సృష్టిస్తారు

## దానిని బాగా మార్కెటింగ్ చేస్తారు
## అబద్దాల మార్కెట్‌లో నేను పోటీపడలేక పోయా
## తిరులమ లడ్డూ వ్యవహారమే ఇందుకు నిదర్శనం
## ఇప్పుడు దేవుడే మొట్టి కాయలు వేస్తున్నాడు
## పార్టీ నేతల సమావేశంలో వైకాపా అధినేత జగన్



**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** చంద్రబాబు వేధింపులు మనల్ని ఏమీ చేయలేవని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఈ వేధింపులు, కేసులు మనకు తాత్కాలికం మాత్రమేనని తెలిపారు. ప్రతి ఒక్కరికీ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. దేవుడు అన్ని విషయాలు చూస్తున్నాడు అనేందుకు తిరుమల లడ్డూ వివాదం ఒక ఉదాహరణగా పేర్కొన్నారు. లడ్డూ విషయంలో విష ప్రచారం చేశారని, వారి ఎల్లోమీడియాను అడ్డంపెట్టుకుని గోబెల్స్ ప్రచారాలు చేశారని మండిపడ్డారు. చంద్రబాబు ఒక అబద్దాన్ని సృష్టిస్తారని, ఆ అబద్దాన్ని మార్కెటింగ్ చేసి అమ్మేయగల సమర్థులని విమర్శలు గుప్పించారు. అయినా లడ్డూ వ్యవహారంలో గట్టిగా నిలబడి ప్రజలకు వాస్తవాలు వివరించగలిగామని తెలిపారు. చివరకు చంద్రబాబుకు దేవుడే మొట్టికాయలు వేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన జడ్పీటీసీలు, నాయకులతో వైఎస్ జగన్ గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రంలో విచ్చలవిడిగా అవినీతి సాగుతోందని ధ్వజమెత్తారు. ప్రతి గ్రామంలో, నియోజకవర్గాల్లో జూదం, క్లబ్బులు నడుస్తున్నాయని మండిపడ్డారు. ఇసుక, మద్యంల్లో స్కాంలు నడుస్తున్నాయని, స్టాక్‌యార్డుల్లో పెట్టిన ఇసుక మాయం అయిపోయిందని విమర్శలు గుప్పించారు. మొత్తం స్టాకుయార్డుల్లో నిల్వలను లూటీ చేశారన్న ఆయన.. ఇప్పుడు ఇసుక ఎక్కడ దొరకడం లేదని తెలిపారు. వైఎస్సార్‌సీపీ పాలనలో ఇసుక ధర కన్నా ఇప్పుడు ధర చాలా ఎక్కువ ఉందన్నారు. ప.గో. జిల్లాకు చెందిన నాయకులే చెప్తున్నారు. వైయస్సార్‌సీపీ హయాంలో టన్నుకు రూ. 550లు అయితే, ఇప్పుడు రూ.1375కు అమ్ముతున్నారని చెప్తున్నారు. మన హయాంలో ప్రభుత్వానికి ఆదాయం వచ్చేది. ఇప్పుడు ఎవరి జేబుల్లోకి డబ్బు పోతోంది. అధికార పార్టీకి చెందిన నాయకులకే మద్యం షాపులు కట్టబెడుతున్నారు. ఈ షాపులనుంచి ఎమ్మెల్యేలకు వాటాలు, ఆపై వాళ్లకు వాటాలు. గ్రామ, గ్రామాన బెల్టు షాపులు వస్తున్నాయి.ఐదేళ్ల పరిపాలనా కాలంలో మనం చేసిన మంచి ఎక్కడికీ పోలేదు. ఆ మంచి ఇంకా బతికే ఉంది. జగన్ మంచే చేశాడు.. చెడు చేయలేదన్న మాటే ప్రతిచోటా వినిపిస్తోంది. గత ఎన్నికల్లో అబద్దాల కాంపిటీషన్‌లో చంద్రబాబుతో పోటీపడలేకపోయాం. చంద్రబాబు చెప్పినట్టుగా జగన్ చెప్పలేకపోయాడు. చంద్రబాబులా జగన్‌కూడా హామీలు ఇవ్వాలన్నట్టుగా చాలామంది ఎదురుచూశారు. కానీ, ఇవాళ పరిస్థితులను మీరంతా చూస్తూనే ఉన్నారు. చంద్రబాబు కనీసం బడ్జెట్‌కూడా ప్రవేశపెట్టలేని పరిస్థితి ఉంది. రాజకీయాల్లో వ్యక్తిత్వం, విశ్వసనీయత, విలువలు లేకపోతే ప్రజల్లో చులకన అవుతాం. మనం ఎప్పుడూ తలెత్తుకునేలా రాజకీయాలు చేశాం. ఇకపై కూడా తలెత్తుకునే రాజకీయాలు చేస్తాం. ప.గో.జిల్లా జడ్పీ ఛైర్మన్ పార్టీ మారినా, జడ్పీటీసీలు కలిసికట్టుగా నిలబడ్డారు. వారి పోరాట స్ఫూర్తికి అభినందనలు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత మీరు చూపారు. జడ్పీటీసీలు అందరికీ కృతజ్ఞతలు. మీ వ్యక్తిత్వం చాలామందికి ఆదర్శనీయంగా నిలిచింది. ఎప్పుడూ చీకటి మాత్రమే ఉండదు, వెలుగు తప్పకుండా వస్తుంది. ప్రజల తరఫున పోరాటాలు చేయండి, ప్రజల పక్షాన నిలబడండి. ఇందులో వెనుకడుగు వేయాల్సిన అవసరం లేదని వైఎస్ జగన్ తెలిపారు. వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత రెండు రోజులుగా తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో పార్టీ శ్రేణులతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. బుధవారం పార్టీ అనుబంధ సంఘాల నాయకులతో సమావేశమైన జగన్.. గురువారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నాయకులతో సమావేశం నిర్వహించారు. రానున్న రోజుల్లో వివిధ జిల్లాలకు చెందిన పార్టీ ముఖ్య నాయకులతో వరుస సమావేశాలు నిర్వహించే అవకాశం లేకపోలేదు. పార్టీ శ్రేణులతో సమావేశం సందర్భంగా కేడర్‌లో ఉత్సాహం నింపేందుకు కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీని జగన్ లక్ష్యంగా చేసుకుంటున్నారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కాకముందే.. ప్రభుత్వం ప్రజలను మెప్పించడంతో విఫలమైందని ఆరోపిస్తున్నారు.

# చిలకలూరిపేట ఐసిఐసిఐ బ్యాంక్‌లో భారీ మోసం

## గోల్డ్ లోన్ బంగారు నాగలు మాయమైనట్లు ఆరోపణలు
## ఫిక్స్‌డ్ డిపాజిట్ నగదు పోయినట్లు గుర్తింపు
## రంగంలోకి దిగిన బ్యాంక్ ఉన్నతాధికారులు

**పల్నాడు, (క్రైమ్ మిర్రర్):** జిల్లాలోని చిలకలూరిపేట ఐసిఐసిఐ బ్యాంక్‌లో భారీ మోసం బయటపడింది. తమ డబ్బులు, నగలు పోయాయన్న ఆందోళనలో ఖాతాదారులు బ్యాంక్ ముందు క్యూ కట్టారు. ఈ గోల్‌మాల్ పై అధికారుల చర్యలు చేపట్టారు. ఫిక్స్‌డ్ డిపాజిట్లు, గోల్డ్ లోన్ ఖాతాదారుల అకౌంట్లలో డబ్బు, బంగారం మాయం అయినట్లు గుర్తించారు. మాయమైన సొమ్ము కోట్లలో ఉంటుందని అంచనా వేస్తున్నారు. మరో వైపు బ్యాంక్ లో జరిగిన గోల్ మాల్ వ్యవహారం తెలియడంతో చిలకలూరిపేట బ్రాంచ్ కు ఉన్నత అధికారులు చేరుకున్నారు. ఇక, విషయం తెలిసిన ఖాతాదారులు బ్యాంక్ వద్దకు చేరుకున్నారు. ఐసిఐసిఐ బ్యాంకు ముందు కస్టమర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాము ఆర్థిక అవసరాల కోసం దాచుకున్న లక్షల సొమ్మును బ్యాంకు సిబ్బంది లూటీ చేసేసారని ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో అకౌంట్ నుంచి 25, 50, 75 లక్షలు రూపాయల ఫిక్స్ డిపాజిట్లు మాయం అయ్యాయి. ఫేక్ డిపాజిట్ బాండ్లను తయారు చేయించిన సిబ్బంది.. బంగారు రుణాల్లోనూ భారీగా గోల్ మాల్ చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. కస్టమర్ 5 లక్షల రూపాయల రుణం తీసుకుంటే.. దానికి రెట్టింపు సొమ్మును ఖాతాదారుడి పేరుతో బ్యాంక్ సిబ్బంది లోన్ తీసుకోని మోసం చేసింది అన్నారు. బ్యాంక్ కుంభకోణం బయటపడటంతో ఇటు బ్యాంకు దగ్గరకు అటు పోలీస్ స్టేషన్ వద్దకు బ్యాంకు ఖాతాదారులు క్యూ కడుతున్నారు.

## 25 ఏళ్ల నాటి ఫోటో షేర్ చేసిన స్టార్ హీరోయిన్..

కళామతల్లిని నమ్మినవారిని ఎన్నటికీ చేయి విడువదు. ఇందుకు ఉదాహరణ నటి త్రిష. సుమారు 25 ఏళ్లుగా ఈ బ్యూటీ చెక్కు చెదరని అందాలతో కథానాయకిగా రాణిస్తున్నారు. మధ్యలో చిన్న ఆటుపోటులకు గురైనా త్రిష సినిమా కెరీర్ అధికంగా ఉన్నత స్థాయిలోనే కొనసాగుతోంది. తొలుత తమిళంలో నాయకిగా రాణించినా, ఆ తరువాత ఆమె క్రేజ్ తెలుగు, కన్నడం, మలయాళం, హిందీ భాషల వరకూ చేరింది. అలా ఈ ఐదు భాషల్లోనూ ప్రముఖ స్టార్స్‌తో జత కట్టి అగ్రకథానాయకిగా వెలిగి పోతున్నారు.







## దిష్టి తగులుతుందని చెప్పలేదు

గత ఏడాది జూన్‌లో తన ప్రియుడు జహీర్ ఇక్బాల్‌ని పెళ్లాడి వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టింది బాలీవుడ్ అందాలభామ సోనాక్షి సిన్హా. తన తాజా ఇంటర్వ్యూలో తన ప్రేమ, పెళ్లి, వైవాహిక జీవితం గురించి ఆసక్తికరంగా మాట్లాడింది సోనాక్షి. 'పెళ్లికి ముందు ఏడేండ్లు మేం డేటింగ్‌లో ఉన్నాం. కానీ ప్రపంచానికి తెలీదు. మా బంధం మా వ్యక్తిగతం. ప్రపంచానికి తెలియజేయాల్సిన అవసరం లేదని భావించాం. చెబితే ఏదిపడితే అది రాసేస్తారు. పైగా దిష్టి తగిలే అవకాశం ఉంది. అందుకే చెప్పలేదు. ఏడేండ్ల తర్వాత ఇద్దరం కలిసి పెళ్లి నిర్ణయం తీసుకున్నాం. పెళ్లి జీవితంలో మరపురాని ఘట్టం. అందుకే గుర్తుండిపోయేలా చేసుకోవాలనుకున్నాం. ముందు పెద్దల అంగీకారం తీసుకున్నాం. ఆత్మీయులు, మమ్మల్ని ప్రేమించేవాళ్ల సమక్షంలో సింపుల్‌గా సెలబ్రేట్ చేశాం. మా పెళ్లిలో హాజరైన అందరూ మమ్మల్ని ప్రేమించేవారే కావడం విశేషం. వారందరి దీవెనల వల్లే ఇప్పుడు భార్యాభర్తలుగా ప్రతి క్షణాన్నీ ఎంజాయ్ చేస్తున్నాం' అంటూ చెప్పుకొచ్చింది సోనాక్షి.

## మైలురాయిలాంటి సినిమా

దర్శకుడు ఈశ్వర్ కార్తీక్ ఈ కథని జంగిల్, రాబిట్, లయన్.. అంటూ చెప్పడం మొదలుపెట్టాడు. జంగిల్ బుక్ తీస్తున్నాడేమో నా వాయిస్ కోసం వచ్చాడని అనుకున్నా. తర్వాత అసలు కథ చెప్పాడు. స్టోరీ అదిరిపోయింది. ఇంత అద్భుతమైన కథ ఇచ్చిన ఈశ్వర్‌కి థ్యాంక్స్. చాలా క్లారిటీగా స్క్రిప్ట్ రాసుకున్నాడు. ఇందులో చాలా కొత్తగా కనిపిస్తా. నా కెరీర్‌కి ఇది మైలురాయిలా నిలిచే సినిమా.' అని హీరో సత్యదేవ్ నమ్మకం వెలిబుచ్చారు. సత్యదేవ్, కన్నడ నటుడు డాలీ ధనుంజయ్ లీడ్ రోల్స్ చేసిన సినిమా 'జీబ్రా'. ఈశ్వర్ కార్తీక్ దర్శకుడు. ఎస్.రెడ్డి, ఎస్.పద్మజ, బాల సుందరం, దినేష్ సుందరం నిర్మాతలు. అక్టోబర్ 31న సినిమా విడుదల కానుంది. సోమవారం హీరో నాని ఈ సినిమా టీజర్‌ని ఆన్‌లైన్‌లో లాంచ్ చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సత్యదేవ్ మాట్లాడారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన మంచు మనోజ్ చిత్ర యూనిట్‌కి శుభాకాంక్షలు అందించారు. దర్శకుడు ఈశ్వర్ అంకితభావంతో చేసిన సినిమా ఇదని, ఆడియన్స్ మంచి సినిమా చూడబోతున్నారని నటుడు డాలీ ధనుంజయ చెప్పారు.



## వెయ్యి మందితో పాట



నాగచైతన్య హీరోగా నటిస్తున్న పాన్ ఇండియన్ సినిమా 'తండేల్' కోసం వెయ్యిమందితో ఓ పాటని చిత్రీకరించారు మేకర్స్. చందూ మొండేటి దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ చిత్రంలో సాయి పల్లవి హీరోయిన్. అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్ పతాకంపై 'బన్నీ' వాసు నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో శివరాత్రి నేపథ్యంలో వచ్చే ఓ పాటని వెయ్యి మంది జూనియర్ ఆర్టిస్టులు, డ్యాన్సర్స్‌పై చిత్రీకరించినట్లు చిత్రయూనిట్ పేర్కొని, ఆ పాటకు సంబంధించిన లుక్‌ని విడుదల చేసింది. "ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా డి.మత్స్యలేశం గ్రామంలో జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా రూపొందుతోన్న చిత్రం 'తండేల్'. ఇద్దరు ప్రేమికుల జీవితాల్లో జరిగిన సంఘటనలు, భావోద్వేగాలు చాలా గ్రిప్పింగ్‌గా ఫిక్షనల్ స్టోరీ కంటే థ్రిల్లింగ్‌గా ఉండబోతున్నాయి. శైవ క్షేత్రం దక్షిణ కాశీగా పేరుగాంచిన పురాతన శివాలయం శ్రీకాకుళంలోని శ్రీ ముఖలింగం. అక్కడ జరిగే మహాశివరాత్రి ఉత్సవాల స్ఫూర్తితో ఈ పాటను చిత్రీకరించాం. దేవిశ్రీ ప్రసాద్ చక్కగా కంపోజ్ చేయగా, శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు" అని చిత్రబృందం పేర్కొంది.

## అలా అయితే ఐటమ్‌సాంగ్‌కి రెడీ: అనన్య పాండే

ఒకప్పుడు ఐటెమ్ సాంగ్స్ అంటే.. వాటికోసం ప్రత్యేకంగా నర్తకీమణులుండేవారు. జయమాలిని, సిల్క్‌స్మిత, అనూరాధ.. ఇలా అనమాట. ఇప్పుడు ఆ బాధ్యతను కూడా స్టార్ హీరోయిన్లే మోసేస్తున్నారు. ఒక సినిమాలో హీరోయిన్‌గా చేస్తే ఎంత పారితోషికం ముడుతుందో.. ఒక్క పాటకు అంత పారితోషికం ఇస్తామంటే ఎవరు కాదంటారు చెప్పండి? ఐశ్వర్యరాయ్ దగ్గర్నుంచి శ్రియ, సమంత, కాజల్, తమన్నా రీసెంట్‌గా త్రిష.. ఇలా చాలామంది స్టార్ హీరోయిన్లు ఐటమ్ సాంగ్స్‌లో మెరిసన వారే.

ఇప్పుడు ఈ లిస్ట్‌లో చేరడానికి బాలీవుడ్ భామ అనన్య పాండే కూడా సుముఖత వ్యక్తం చేస్తున్నది. ఇటీవల ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ 'ఐటమ్ సాంగ్స్‌లో చేయడానికి నాకెలాంటి అభ్యంతరం లేదు. కాకపోతే కథకు సంబంధం లేకుండా, కథ డిమాండ్ చేయకపోయినా కొందరు అనవసరంగా ఐటమ్ సాంగ్స్ పెడుతుంటారు. అలాంటి పాటల్లో నర్తించను, నటించను. నేను ఐటమ్ సాంగ్ చేస్తే అది కథలో ఉండాలి. కథ ఆ పాటను డిమాండ్ చేయాలి. అలాంటి పాట వస్తే తప్పకుండా ఐటమ్ సాంగ్ చేస్తా.' అని తెలిపింది అనన్య పాండే.



## నీలాంటివాడ్నే..!

"కళ్లజోడు తీస్తే నీలాంటివాడ్నే.. షర్ట్‌పైకి పెడితే నీలాంటివాడ్నే... టక్కు టై తీస్తే నీలాంటివాడ్నే...' అంటూ మొదలవుతుంది 'గేమ్ చేంజర్' సినిమాలోని 'రా మచ్చా మచ్చా' సాంగ్. హీరో రామ్‌చరణ్, దర్శకుడు శంకర్ కాంబినేషన్ లో రూపొందిన చిత్రం 'గేమ్‌చేంజర్'. కియారా అద్వానీ హీరోయిన్ . అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, 'దిల్' రాజు ప్రోడక్షన్స్లో 'దిల్' రాజు, శిరీష్ నిర్మించిన ఈ చిత్రం ఈ క్రిస్మస్‌కి విడుదల కానుంది. తమన్ సంగీతం అందించిన ఈ సినిమాలోని 'రా మచ్చా మచ్చా..' పాట లిరికల్ వీడియోను సోమవారం సెయింట్ మార్టిన్స్ కాలేజ్‌లో విద్యార్థుల సమక్షంలో రిలీజ్ చేశారు. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో ఈ పాటను అజీజ్ పాడగా, తెలుగు వెర్షన్ కు అనంత శ్రీరామ్, తమిళంలో వివేక్, హిందీలో కుమార్ లిరిక్స్ రాశారు. గణేష్ ఆచార్య కొరియోగ్రఫీ అందించారు. 'రా మచ్చా మచ్చా..' పాట విడుదల కార్యక్రమంలో 'దిల్' రాజు, శంకర్, నటులు శ్రీకాంత్, ఎస్‌జే సూర్య, తమన్, అనంత శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. "ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, కర్ణాటక, వెస్ట్ బెంగాల్, జార?ండ్ రాష్ట్రాలకు చెందిన జానపద కళాకారులు ఈ పాటలో భాగమయ్యారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Sreenu and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.